


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 26-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 169 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## జగన్, పవన్‌కు అభివృద్ధి కనిపించట్లేదా?



- వైకాపాకు ఓటేస్తే నవ్యాంధ్రను దోచేస్తారు
- వృద్ధాప్య పింఛను అర్హత వయస్సు తగ్గిస్తా
- జాబు రావాలంటే బాబు ఉండాలి
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి: తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రాగానే పింఛన్లను రూ.3వేలకు పెంచుతామని తెదేపా జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వృద్ధాప్య ఫించన్ల అర్హత వయసును తగ్గిస్తామని తెలిపారు. 300 చదరపు అడుగుల లోపు విస్తీర్ణంలో ఉచితంగా ఇళ్లు నిర్మించి తీరుతామని చెప్పారు. పార్టీ నేతలతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

జగన్ తన బతుకు బాగు కోసం ఇక్కడ బతికే వారికి శాశ్వత సమాధి కట్టాలని చూస్తున్నాడని ఆక్షేపించారు. జగన్‌వి పిరికిపంద రాజకీయాలని, కేసీఆర్, కేటీఆర్‌కు భయపడుతూ వారివద్ద బానిసలా ఉన్నాడని దుయ్యబట్టారు. 60 తరువాయి 2లో..

## చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణమిస్తా

- అధికారంలోకి రాగానే సీపీఎస్‌ను రద్దు చేస్తా
- టీడీపీ విధానాలపై విమర్శనాస్త్రాలు
- ఉల్లి, టమాటా, పత్తి రైతుల పరిస్థితి అధ్వానం
- వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి



కర్నూలు: తాము అధికారంలోకి వస్తే చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందజేస్తామని, వారికి రూ.10వేల వరకు వడ్డీలేని రుణం ఇస్తామని వైకాపా అధినేత జగన్ హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా ఆదోనిలో సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన ప్రజలకు పలు హామీలిచ్చారు. ఈ సందర్భంగా తెదేపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

చంద్రబాబు బాబు హయాంలో ఏ ఒక్క హామీ కూడా సరిగా నెరవేరలేదని జగన్ ఆరోపించారు. కర్నూలు జిల్లా అభివృద్ధిని ఆయన ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. సరైన ధర లేక ఉల్లిని రోడ్డుపైనే రైతులు తరువాయి 2లో..

## ఓటు హక్కుపై అవగాహన కల్పించండి

### సినీ, క్రీడాకారులకు మోదీ విజ్ఞప్తి



దిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగేలా వివిధ రంగాల ప్రముఖులు కృషి చేయాలని ప్రధాని మోదీ మరోసారి విజ్ఞప్తి చేశారు. ట్విటర్‌లో యాష్ ట్యాగ్ ఓట్ కర్ పేరుతో ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చిన మోదీ.. ఇందుకోసం సినిమా, క్రీడారంగాలకు చెందిన వారిని ఎంచుకున్నారు. సినీ రంగం నుంచి అనుపమ్ ఖేర్, హృతిక్ రోషన్, కబీర్ బేడీ, శేఖర్ కపూర్, మాధూరీ దీక్షిత్, అజయ్ దేవగణ్‌లను ఎంచుకున్న మోదీ.. క్రీడారంగం నుంచి క్రికెటర్లు శిఖర్ ధావన్, అశ్విన్, భువనేశ్వర్‌లు యువ ఓటర్లలో అవగాహన కల్పించాలని కోరారు. యువ కులు ఓటు హక్కును వినియోగించు కునేలా స్ఫూర్తిని నింపే కార్యక్రమాలు చేపట్టాలని భారత అథ్లెట్స్ అయిన హిమదాస్, దీపాకర్మాకర్, సాక్షిమలిక్‌లకు విజ్ఞప్తి చేశారు.

## ఓటర్లకు పవన్ గ్యాస్ వరం

- అన్నదాతపై వరాల జల్లు
- తెలుగుదేశం కోట బద్దలు కొట్టండి
- శ్రీనివాస యాదవ్‌ను గెలిపించండి
- గుంటూరు ప్రచార సభలో పవన్

గుంటూరు: అవినీతి, దోపిడీపై నిరంతర తరువాయి 2లో..



## వాయుసేనలోకి బాహుబలి..!



న్యూఢిల్లీ: భారత్ అత్యంత శక్తిమంతమైన 4 చినూక్ సీహెచ్ 47ఎఫ్(ఐ) హెవీ లిఫ్ట్ హెలికాప్టర్లను వాయుసేనలోకి చేర్చింది. ఈ హెలికాప్టర్లు వాయుసేనకు గొప్ప ఆస్తి. వీటి రాకతో వాయుసేన ఎయిర్‌లిఫ్ట్ బలం పెరిగిపోయింది అని ఎయిర్ చీఫ్ మార్షల్ బి.ఎస్.ధనోవా తెలిపారు. వీటిని చండీగఢ్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో వాయుసేనకు అప్పగించారు. వీటిని అమెరికాలో ఫిలడెల్ఫియాలోని బోయింగ్ కర్మాగారంలో తయారు చేసి విడిభాగాలుగా భారత్ చేర్చారు. ఇక్కడ వాటిని తరువాయి 2లో..



## కేఏ పాల్ నామినేషన్ తిరస్కరణ

భీమవరం: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ నామినేషన్ తిరస్కరణకు గురైంది. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేసేందుకు ఆయన ఆలస్యంగా రావడంతో అధికారులు తిరస్కరించారు. ఈ తరువాయి 2లో..

## ముగిసిన నామినేషన్ల గడువు

- నేడు నామినేషన్ల పరిశీలన
- ఏప్రిల్ 11న పోలింగ్ .. మే 23న లెక్కింపు

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసింది. ఏపీ, తెలంగాణల్లో ఈనెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలి నాలుగు రోజుల కంటే 22వ తేదీన భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. అన్ని పార్టీలకు చెందిన ప్రముఖ నేతలంతా దాదాపు అదే రోజు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. 23, 24 సెలవు రోజు కావడంతో ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు. తుది గడువు కావడంతో సోమవారం కూడా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మంగళవారం అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు పరిశీలించనున్నారు. ఈనెల 28 వరకు ఉపసంహరణకు అవకాశం కల్పించారు. ఏపీలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు, తెలంగాణలో 17లోక్‌సభ స్థానాలకు నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతోపాటు దేశవ్యాప్తంగా తొలి దశలో ఎన్నికలు జరిగే లోక్‌సభ స్థానాలకు కూడా నేటితో నామినేషన్ల గడువు ముగిసింది. ఏప్రిల్ 11న తొలి దశ పోలింగ్ జరగనుండగా.. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## పేదల బ్యాంకు ఖాతాల్లో ఏడాదికి రూ.72,000

### కనీస ఆదాయ భరోసా .. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



న్యూదిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ గెలిచి కేంద్రంలో అధికారంలోకి వస్తే కనీస ఆదాయ భరోసా పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం దిల్లీలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం (సీడబ్ల్యూసీ) జరిగింది. ఇందులో రాహుల్‌తో పాటు ఆ పార్టీ అగ్రనేతలందరూ పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం రాహుల్ మీడియాతో మాట్లాడారు. దేశంలోని పేదలకు కనీస ఆదాయ భరోసా పథకం అమలు చేస్తాం. భారత్‌లోని 20 శాతం మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతారు. అంటే ఐదు కోట్ల కుటుంబాల్లోని 25 కోట్ల మంది పేదలు దీని ప్రయోజనాలను పొందవచ్చు. వారి ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో నేరుగా ఏడాదికి రూ.72,000 వేస్తాం. దీని కోసం అన్ని గణాంకాలను సరి చూసుకున్నాం. ఇటువంటి పథకం ప్రపంచంలోనే ఎక్కడా అమలు కావట్లేదు అని తెలిపారు. 21వ శతాబ్దంలోనూ పేదరికం అధికంగా ఉందని, దానిపై తమ పార్టీ చివరి పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.




## అప్పుల ఆంధ్రగా మార్చారు

- మహిళలను మభ్యపెట్టేందుకే పసుపు-కుంకుమ
- జగన్ సోదరి షర్మిల విమర్శ

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై వైకాపా అధినేత జగన్ సోదరి షర్మిల విమర్శలు గుప్పించారు. గత ఎన్నికల్లో చంద్రబాబు 600 హామీలిచ్చారని, ఈ ఐదేళ్లలో ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా పదవి కోసం ఆయన పథకాలు ప్రవేశపెడుతున్నారని ధ్వజమెత్తారు. సోమవారం అమరావతిలో షర్మిల విలేకరుల సమావేశం నిర్వహించారు. త్వరలో తాను కూడా వైకాపా తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు ప్రకటించారు. తరువాయి 2లో..



# వైసీపీలో 100 మంది చేరిక



సబ్బవరం : వైసిపిలో చినగొల్లలపాలెం నుండి అథీప్‌రాజ్ సమక్షంలో 100మంది చేరారు. మండల కేంద్రంలో ఉన్న వైసిపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా అన్నంరెడ్డి అథీప్‌రాజ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో గొపదె చిన్న ఆధ్వర్యంలో చినగొల్లలపాలెం, గోపాల నగర్‌నుండి 100 మంది కార్యకర్తలు అథీప్‌రాజ్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పెందుర్తి అసెంబ్లీ వైసిపి అభ్యర్థి అన్నంరెడ్డి అథీప్‌రాజ్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలను కోరారు. రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణను చూసి ఎంతో ఆనందంగా, సంతోషంగా ఉందన్నారు. నా గెలుపుకు కృషి చేయాలని కోరారు. వైసిపి అధికారంలోకి వస్తే రాజన్న రాజ్యం వస్తుం దన్నారు. నేను గెలిస్తే అందరి యోగక్షేమాలు చూసుకుంటానని, నవరత్నాలు పధకాలు అమలు జరిగేలా చూసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, మాజీ సర్పంచ్ మండల సముద్రం, తుంపాల అప్పారావు, వడ్డాది అప్పలరాజు, కొటాన కోటయ్య, టి శేఖర్, పల్లా అప్పలనాయుడు, కడుపుట్ల రమణ, సింగపల్లి రామకృష్ణ, కర్రి అప్పారావు, ఎల్ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎండ వేడిమి నుండి ఉపశమనానికి
## పోలీసులకు హ్యాట్స్, చలువ కళ్ళద్దాలు పంపిణీ

విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్



విజయనగరం : పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్ళుకు జిల్లా ఎస్పీఎ.ఆర్. దామోదర్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం హ్యాట్స్, చలువ కళ్ళద్దాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ వేసవిలో ఎండ వేడిని తట్టుకొంటూ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ విధులు నిర్వహించుట చాలా కష్టతరంగా ఉన్నందున, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విజయనగరం పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న 100 మంది ట్రాఫిక్ కానిస్టేబుళ్ళు, హెూంగార్డులకు ఎండ వేడిమిని తట్టుకొనేందుకు, ఉపశమనం పొందేందుకుగాను ప్రత్యేకంగా రూపొందించిన కాటన్ హ్యాట్స్‌ను, చలువ కళ్ళద్దాలును అందించామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు. అంతేకాకుండా, వేసవి కాలంలో ఎండ వేడిలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, హెూంగార్డులకు కూలింగు వాటర్ బాటిల్స్‌ను మరియు మజ్జిగ పేకెట్లున్లు ప్రతీ దినం అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ట్రాఫిక్ డిఎస్పీ ఎం.శ్రీనివాసరావుకు సూచించారు. అయితే ఇప్పటికే కొంత మంది దాతల సహకారంతో కూలింగు వాటర్ బాటిల్స్‌ను, మజ్జిగ పేకెట్లును అందిస్తున్నట్లు, వేసవి కాలం అంతా ఈ విధంగా కూలింగు బాటిల్స్‌ను, మజ్జిగ పేకెట్లును ట్రాఫిక్ పోలీసులకు అందిస్తామని ట్రాఫిక్ డిఎస్పీ జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.నర్సింహారావు, ట్రాఫిక్‌డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ట్రాఫిక్ పోలీసులు, హెూం గార్డులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ పరీక్ష రద్దు చేయాలని
## భారతరత్న ఐటిఐ కళాశాల విద్యార్థుల ఆందోళన

విశాఖపట్నం : భారతరత్నా ఐ.టి.ఐ విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్షలు రద్దు చేయాలని కోరుతూ సోమవారము ఓల్డ్ డైరీఫరాం జంక్షన్‌లోని భారతరత్నా (పై) ఐ.టి.ఐ కళాశాల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. మేము 10వ తరగతి తరువాత ఐటిఐలో జాయిన్ అయ్యాము.మాక కంప్యూటర్ నాలెడ్జ్ అంతగా అనుభవము లేదు. కావున మా సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వము వారు గుర్తించి ఆన్‌లైన్ పరీక్ష రద్దు వలసినదిగా కోరుచున్నాము. మాకు ఆడ్మిషన్ సమయంలో ఆన్‌లైన్ పరీక్ష గురించి ప్రభుత్వము వారు పూర్తి వివరణ ఇవ్వలేదు. ప్రభుత్వము ఆన్‌లైన్‌కు సంబంధించిన సిలబస్ గాని, తెలుగు మీడియం మెటీరియల్ గాని ఇంత వరకు విద్యార్థులకు తెలపలేదు. మా సమస్యను ఐ.టి.ఐ కళాశాల నుంచి తహశీల్దార్ కార్యా లయము వరకు ర్యాలీ నిర్వహించి అనంతరము అధికారులకు వినతి పత్రము సమర్పించాము.

## ఎంపీ అభ్యర్థి ఆనంద్‌కు మద్దతుగా ఛైర్‌పర్సన్ రమాకుమారి ప్రచారం

యలమంచిలి : టీడీపీ ఎంపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు గెలుపుకు మద్దతుగా యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి మున్సిపాలిటిలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు.

# యలమంచిలి మండలంలో ప్రచారంలోకి దిగిన పంచకర్ల

## బ్రహ్మరథం పట్టిన ప్రజలు



యలమంచిలి : నామినేషన్ తరువాత మొట్ట మొదటిగా యలమంచిలి మండలంలో ప్రచరానికి శ్రీకారం చుట్టిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబుకు ప్రజలు భ్రమ్మరథం పట్టారు.యలమంచిలి గ్రామిన మండలంలో సోమవారం లాంచనంగా ప్రారంభించిన ఎన్నికల ప్రచారం పురుసోత్తపురం, కొత్తలి, పాతిరెడ్డిపాలెం, రుక్మిణీపురం, రెగుపాలెం గ్రామలలో మధ్యహన్నం వరకు ప్రచారం సాగ్గా మధ్యహ్నం లైనుక్తొరు, జంపపాలెం, తురంగల పాలెం, శేకిళ్లపాలెం గ్రామాలలో ప్రచారం సగనుంది. గతములో ఎమ్మెల్యేగా ప్రజలకు సుపరిచితుడు కావడంతో ప్రజలు అధిక సంఖ్యలో పంచకర్ల ఎన్నికల ప్రచారంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో ప్రజలకి ఇచిన సంక్షేమ పథకాలే తెలుగుదేశం ప్రభుత్వం గెలుపుకు పులబాట వేస్తాయని అన్నారు. ఏప్రిల్ 11 జరిగే ఎన్నికలలో అనకాపల్లి ఎంపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు, ఎమ్మెల్యే అయిన నాకు మిరంతా సైకిల్ గుర్తిపై ఓటు వేసి అధ్యదిక మేజరిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలుకు లూరి విజయబాబు, వైస్‌ఎంపీపీ గోనబత్తుల నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, మండల పార్టీ అధ్యక్షులు కాండ్రకోట చిరంజీవి, ఎంపీటీసీ రాజు, టీడీపీ నాయకులు ఈటి మోహనరావు, గంజీ శ్రీను, కొలగాని నాగేశ్వరరావు, సన్యాసినాయుడు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కారమే పార్టీ అజెండా



సీతంపేట: శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గ సిపిఎం,జనసేన, బీఎస్పి బలపర్చిన సిపిఐ పార్టీ అభ్యర్థి డా.డి.వి.జి శంకరరావు సీతంపేట తమ పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ పేద ప్రజలకు , గిరిజనులకు అండగా ఉండడమే తమ పార్టీ అజెండా ఆని తెలిపారు.కేంద్రంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలు రెండూ దృవాలుగా ఉన్నాయి అని గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలకు ఎన్నో కపట హామీలు గుప్పించి గెలిచి గద్దెను ఎక్కిన తరువాత దిగజారుడు రాజకీయాలను చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి వారు మాత్రమే ఆర్ధిక ప్రయోజనాలు పొంది సంపన్నులుగా తయారై వికృత పాలన జరిపారు ఆని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి కాలంలో వేల కోట్ల నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో వస్తున్న పేదరికం, పేదలు పెరుగుతున్నారని ఆక్రోషం వ్యక్తం చేశారు. గిరిజనుల జీవన స్థితిగతులు చాలా దారుణంగా ఉన్నాయి అని ఇప్పటికి ఆనేక గిరిజన గ్రామాలకు పూర్తి స్థాయిలో రహదారులు,త్రాగునీరు , విద్య, వైద్యం, ఉపాది వంటి ఆనేక మౌళిక సదుపాయాలు లేవు అన్నారు. సుప్రీం కోర్టు ఈ మద్య ఇచ్చిన తీర్పు వలన గిరిజనులు అడవి తల్లిని నమ్ముకుని కొండలపై జీవిస్తున్న తరుణమలో జంతువుల జోన్‌గా గుర్తించి గిరిజనులను అడవుల నుండి వెల్ల గొట్టి ప్రయత్నం జరుగుతుంది తక్షణమే ఆనిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆనేక పాఠశాలలను ప్రభత్వం మూసివేసింది ఆని ఆనిర్ణయం వలన గిరిజన పిల్లలు నిరక్షరాస్యులుగా ఉండి ఆర్ధికంగా అభివృద్ధి సాదించలేరు ఆని తెలిపారు. గిరిజన హక్కులను ప్రజలు కొల్లగొట్టడం దారుణమన్నారు. ఆదేవిదంగా రాష్ట్ర ప్రతిపక్ష నాయకులు వైఎస్‌ఆర్‌సిపి ఆదినేత జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే/ఎంపిలు ఏరోజూ ప్రజాసమస్యలపై శాసనసభకు గాని, పార్లమెంటుకుగాని వెళ్లి తమ వాణిని వినిపించిన ధాఖలాలు లేవు ఆని అటువంటి పార్టీని ప్రజలు ఎలా నమ్మి ఓ ట్లు వేయాలన్నారు.

నేటి తరానికి ఉజ్వల భవిష్యత్తును కల్పించేందుకు ఉమ్మడి పార్టీ సిపిఐ ని గెలిపించుటకు అందరూ కృషి చెయ్యాలన్నారు., ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యధర్శి సనపల నర్శింహులు, కె మన్మధరావు, కె జగదీష్, గేదెల చిరంజీవి, మెకల తులసీరావు, సిపిఎం పార్టీ తిరుపతిరావు, సాంబయ్య, కుమార్, బాస్కరరావు, జనసేన పార్టీ నాయకులు శివ తదీతరులు పాల్గొన్నారు.

# ఓటు మన హక్కు మాత్రమే కాదు.. బాధ్యత కూడా.. : -జిల్లా కలెక్టర్ డా. హరి జవహర్ లాల్

విజయనగరం : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన భాద్యత మనందరిపైన ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎం.హరి జవహర్ లాల్ స్పష్టం చేసారు. ఓటు మన హక్కు మాత్రమే కాదని, మన భాద్యత కూడా అని గుర్తించి ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం స్థానిక గంటస్థంభం వద్ద పురపాలిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డెమోక్రసీ వాల్‌పై నాఓటు - నా హక్కు అనే అంశంపై కలెక్టర్ సంతకం చేసి హాజరైన వారందిరితో సంతకాలు చేయించి ఓటు హక్కు మాత్రమే కాదు, భాద్యత అని గుర్తు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 90 శాతం పోలింగ్ లక్ష్యంగా నిర్ణయించినందున ప్రతి ఓటరు ఆదిశగా ఆలోచించి ఓటు హక్కును వినియోగించి లక్ష్యాన్ని సాధించాలని పిలుపు నిచ్చారు. ఓటరుకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడానికి నిరంతరం అనేక కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు.

చిల్లర వర్తకులకు అవగాహన : స్వీప్ కార్యక్రమాలలో భాగంగా సిగ్నేచరు కేంపైన్ ప్రారంభంచిన అనంతరం రహదారి పక్కన చిరు వ్యాపారులు నిర్వహిస్తున్న పండ్ల, పూల, టీ దుకాణాల వర్తకుల వద్దకు వెళ్లి వారిని ఓటు హక్కు వినియోగించు కోవలసినడిగా అవగాహన కల్పించారు. అదేవిధంగా వ్యాపార పరిసరాలు పరిశు భ్రంగా లేకపోవటం పట్ల అసహనం వ్యక్త పరిచిన కలెక్టర్ వ్యాపారంతో పాటు వ్యాపారుల ఆరోగ్యం, వినియోగదారుల ఆరోగ్యం పరిరక్షణకు భాద్యత వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అందుకు ప్రతి వ్యాపారి వారి వ్యాపార స్థలంలో ఒక డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకొని చెత్తను అందులో వేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, కాలువలలో చెత్త వేయరాదని విజ్ఞప్తి చేశారు.



ఆట విడుపు : గత కొంత కాలంగా ఊపిరి సలపని ఎన్నికల విధులలో నిమగ్నమైన కలెక్టర్ సోమవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో ఆట విడుపుగా కాసేపు షటిల్ బ్యాట్మింటన్ ఆడి రిలాక్షవ్వటమే కాకుండా బ్యాట్మింటన్ ఆటగాళ్లకు కూడా ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల సంయుక్త సంచాలకులు చంద్రనాయక్, నరసింహులు, మునిసిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, సర్వశిక్ష అభియాన్ పి.ఓ కృష్ణమూర్తి నాయుడు, జిల్లా పంచాయత్ అధికారి సత్యనారాయణ, మెప్మా పి.డి. అనిల్ కుమార్ తదితర అధికారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## ఓటర్లకు పవన్ 'గ్యాస్' వరం

పోరాటం చేస్తామని, మార్పు కోసం జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కోరారు. అధికారం కొన్ని కుటుంబాల చేతుల్లోనే ఉండిపోతోందని చెప్పారు. దాన్ని బద్దలు కొట్టాలని పవన్ పిలుపునిచ్చారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సోమవారం ఆయన రోడ్ షో నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి తోట చంద్రశేఖర్, గుంటూరు ఎంపీ అభ్యర్థి బోనబోయిన శ్రీనివాస యాదవ్‌ను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. జనసేన అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఆరు నుంచి పది గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. పేద, మధ్య తరగతి, ధనిక అన్న తేడా లేకుండా ఈ పథకాన్ని అమలు చేస్తాం. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు పెన్షన్ ఇచ్చే దస్త్రంపైనే మొదటి సంతకం పెడతా. 60 ఏళ్లు నిండిన ప్రతి రైతుకూ రూ.5 వేలు పింఛను ఇస్తా. రైతులకు వ్యవసాయ పెట్టుబడులకు ఎకరాకు రూ.8 వేలు అందజేస్తాం. అభివృద్ధి అంటే కేవలం విజయవాడ, అమరావతి మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాలు కూడా అభివృద్ధి చేస్తాం. మీరు పాలనలో మార్పు కోరుకుంటున్నారా?అయితే జనసేనకు ఓటు వేయండి అని పవన్ కోరారు.

తెదేపా అవసరానికి అనుగుణంగా మాట మార్చే పార్టీ. నా కంఠం తెగిపోయినా నేను ఆడిన మాట తప్పను. హోదా కోసం గల్లా జయదేవ్ మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ అని ఆఖరులో గొంతెత్తకపోతే, ముందే మాట్లాడి ఉండొచ్చు కదా? గుంటూరులో తెలుగుదేశం కోట బద్దలు కొట్టండి. గల్లా జయదేవ్‌ను, వైకాపా అభ్యర్థిని ఓడించి జనసేన నాయకుడు శ్రీనివాస యాదవ్‌ను గెలిపించండి అని పవన్ పిలుపునిచ్చారు.

## వాయుసేనలోకి బాహుబలి..!

అసెంబుల్ చేసి వాయుసేనకు అందించారు. ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన హెలికాప్టర్లలో చినూక్ కూడా ఒకటి.

చైనాకు చెక్ పెట్టేందుకే..

ఒక పక్క టిబెట్.. అరుణాచల్ సరిహద్దుల్లో చైనా మోహరింపులు పెరిగిపోవడంతో భారత్‌పై ఒత్తిడి పెరిగిపోయింది. సంక్షోభ సమయంలో సరిహద్దులకు బలగాలను తరలించడం ప్రధాన సమస్యగా మారుతుందని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో సరిహద్దులకు చేరేందుకు ఉన్న రవాణా మార్గాలను, సౌకర్యాలను వీలైనంత మెరుగు పర్చుకొనే పనిలో పడింది. ఈ క్రమంలో 2015లో భారత్ 15 చినూక్ హెలికాప్టర్లను అమెరికా నుంచి కొనుగోలు చేసింది.

ఎంఐ26 ఉండగా చినూక్ దేనికంటే..

ఇప్పటి భారత వాయుసేనలో రష్యా తయారు చేసిన ఎంఐ26 హెలికాప్టర్లు ఉన్నాయి. ఇవి కూడా అత్యంత శక్తిమంతమైనవి. ఇప్పటి వరకు భారత్ వీటినే హిమాలయ ప్రాంతాల్లో వినియోగిస్తోంది. శక్తి పరంగా చూసుకుంటే చినూక్ కంటే వీటి ఇంజిన్లు చాలా పెద్దవి. కానీ ఇదే పెద్ద లోపంగా మారింది. ఈ హెలికాప్టర్లు ఇంధనాన్ని విపరీతంగా వాడుకొంటాయి. ఖాళీ ఎంఐ 26 హెలికాప్టర్ బరువు దాదాపు 28 టన్నులు.. అదే సమయంలో చినూక్ ఖాళీ హెలికాప్టర్ బరువు 10 టన్నులు. దీంతో చినూక్‌కు ఇంధన వినియోగం కూడా చాలా తగ్గుతుంది. ఎంఐ26హెలికాప్టర్ల శక్తిలో 15శాతం తోకభాగంలో ఫ్యాన్ కారణంగా వృథా అవుతోంది. చినూక్‌లో ఈ సమస్యలేదు. అంతేకాకుండా ఎంఐ26 హెలికాప్టర్లు విడిభాగాల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. అందుకే భారత్ ప్రభుత్వం దీనివైపు మొగ్గు చూపింది.

## జగన్, పవన్‌కు అభివృద్ధి కనిపించట్లేదా?

ఏళ్లు కష్టపడిన ఆస్తులను లాగేసుకున్నారని, ఇప్పుడు జగన్ రూపంలో మనం కష్టపడి నిర్మించుకుంటున్న నవ్యాంధ్ర ఆస్తులను కూడా లాగేందుకు కుట్ర పన్నారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పౌరుషంతో మన ఆస్తులను మనం కాపాడుకుందామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఉంటున్న వారిని వేధింపులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. హైదరాబాద్‌కు తిరిగి పూర్వ వైభవం రావాలంటే ఇక్కడ అసమర్థ ప్రభుత్వం ఉండాలనేది కేసీఆర్ భావన అని చంద్రబాబు అన్నారు.

పవన్ కళ్యాణ్ తెదేపాను, వైకాపాను ఒకే గాటన కట్టడాన్ని చంద్రబాబు తప్పుబట్టారు. లోపల ఒకటి పెట్టుకుని, బయటకు ఒకటి చెప్పటం జగన్ తత్వమని విమర్శించారు. జగన్ లాంటి టిపికల్ నేరస్థుల విచారణకు ఎఫ్‌బీఐలో ప్రత్యేక చాప్టర్ ఉందన్నారు. దోచుకోవడమే తప్ప సంపద సృష్టించడం చేతకాని వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. వైకాపాకు ఓటేస్తే పింఛన్లు ఆగిపోవడమే కాక.. పంట పొలాలకు నీళ్లు కూడా రావని అన్నారు. వైకాపా నుంచి ఒక్క ఎంపీ, ఎమ్మెల్యే గెలిపించినా కేసీఆర్‌కే లాభమని చంద్రబాబు పేర్కొన్నారు.

వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్, పవన్‌కు అభివృద్ధి కనిపించట్లేదా? అని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతి, చెన్నై, నెల్లూరు కలుపుతూ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. జాబు రావాలంటే బాబు ఉండాలని చంద్రబాబు అన్నారు. జగన్‌పై 11 సీబీఐ కేసులు, ఏడు ఈడీ కేసులు ఉన్నాయని, కుప్పం కంటే సత్యవేడులో ఎక్కువ మెజార్టీ రావాలని చంద్రబాబు చెప్పారు. సత్యవేడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం చేశారు.

## చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణమిస్తా

వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. ఉల్లి, టమాటా, పత్తి రైతుల పరిస్థితి అధ్వానంగా మారిందని చెప్పారు. అధికారంలోకి రాగానే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరిస్తామని, ఉద్యోగులకు 27 శాతం ఐఆర్‌ను ఇస్తామని జగన్ హామీ ఇచ్చారు.

## కేఏ పాల్ నామినేషన్ తిరస్కరణ

సందర్భంగా పాల్ మీడియాతో మాట్లాడుతూ.. నామినేషన్ వేసేందుకు వచ్చిన తనను అక్కడి అధికారులు సమయం లేదంటూ అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తరపున ఓ ప్రతినిధి పూర్తి పత్రాలతో మధ్యాహ్నం 2.40 గంటలకు ఎన్నికల అధికారుల వద్దకు వెళ్లాడన్నారు. అనంతరం కొద్దిసేపటికే తాను అక్కడికి చేరుకున్నప్పటికీ సమయం అయిపోయిందంటూ తన నామినేషన్‌ను తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. తాను నామినేషన్ వేయకుండా వైకాపా కార్యకర్తలు అడ్డుకున్నారని ఆరోపించారు.

## అప్పుల ఆంధ్రగా మార్చారు

హైదరాబాద్‌ను తానే అభివృద్ధి చేశానని చెప్పుకొనే చంద్రబాబు అమరావతిలో ఈ ఐదేళ్లలో ఒక్క శాశ్వత భవనం కూడా ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కు వెళ్లిందని, వైఎస్ఆర్ హయాంలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని అన్నారు. మహిళలను మభ్య పెట్టేందుకే పసుపు-కుంకుమ పథకాన్ని ప్రవేశపెట్టారని, ఏపీని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని ఆరోపించారు.

# జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయడమే లక్ష్యంగా పని చేయాలి



విశాఖపట్నంః సోమవారం బి యెస్ లే అవుట్ లో గల ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు అద్వర్యం లో నియోజకవర్గ లో గల మహిళా మణులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మన జగనన్న ప్రవేశ పెట్టిన నవరత్నాలు పథకాలు గురించి మహిళల కు వివరించారు ఈ పథకాలు గురించి మీ మీ ఏరియా లో ప్రజలకు వివరించి ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చే ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయించి పార్టీ విజయానికి తోడ్పడి మన జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేయడమే లక్ష్యంగా పని చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకులు కె సత్యనారాయణ రాజు, నియోజకవర్గ పరిశీలకులు పక్కి దివాకర్ , పార్లమెంట్ జిల్లా మహిళా అధ్యక్షులు పీలా వెంకట లక్ష్మి మరియు అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

# వాణిజ్య వ్యాప్తికి ఏపీ అనుకూలం

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఏ.యూః వాణిజ్య వ్యాప్తికి ఆంధ్రప్రదేశ్ ఎంతో అనుకూలంగా ఉంటుందని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగంలో యుజీసీ శాప్‌లో భాగంగా నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు' విశాఖ-చెన్నయ్ వాణిజ్య కారిడార్, ఏపీలో వాణిజ్య ప్రగతి'ని ఆయన ప్రారంభించారారు. అనంతరం మాట్లాడుతూ సముద్రమార్గంలో వస్తు రవాణాలకు ఈ ప్రాంతం ఎంతో అనుకూలంగా నిలుస్తుందన్నారు. సముద్ర ఉత్పత్తులు, ఫార్మ, రసాయన పరిశ్రమలు ఈ ప్రాంతంలో గణనీయంగా అభివృద్ధి సాగిస్తున్నాయన్నారు. సదస్సులో నిపుణుల సూచనలు ప్రభుత్వాలకు నూతన విధానాల రూపకల్పనలో ఉపకరిస్తాయన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహన రావు మాట్లాడుతూ మధ్య, చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. నేడు నిరుద్యోగం ప్రతీ సమాజంలో దర్శనిమస్తోందన్నారు. ఎంఎస్ఎంఇలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగానికి పరిష్కారం చూపడం సాధ్యపడుతుందన్నారు. తద్వారా ప్రాంతీయ అభివృద్ధి సాకారం అవుతుందన్నారు. సంపద విభజన జరిగి అసనామతలు తొలగిపోతాయన్నారు. భారత దేశంలో మంచి మార్కెట్ ఉందని, ఉత్పత్తులకు కొనుగోలుకు ఢోగా ఉండదన్నారు.

కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య జి.సత్యనారాయణ, సదస్సు సంచాలకులు ఆచార్య కె.సాంబశివ రావు, ఎస్‌టిపిఐ జెడి ఎం.డి దూబే తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి అభ్యర్థులతో ముఖాముఖి



విశాఖపట్నంః వైజాగ్ జర్నలిస్టులుల ఫోరమ్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి ఆయా రాజకీయపార్టీల అభ్యర్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శిలు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావులు తెలిపారు. సోమవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వీరు మాట్లాడుతూ బుధవారం ఉదయం 9:30 గంటల నుంచి మేఘాలయ హోటల్‌లో విశాఖ పార్లమెంట్ అభ్యర్థులతో ఈ కార్యక్రమంప్రారంభమవుతుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులు తాము ఎన్నికల్లో విజయం సాధిస్తే రాష్ట్ర, జిల్లా అభివృద్ధికి ఏం చేయగలరన్నది తెలియజేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో విజెఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజ్ పట్నాయక్, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కోశాధికారి పి.ఎన్.మూర్తి, కార్యవర్గ సభ్యులు ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, డేవిడ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ, ఎమ్మెల్యేగా కొత్తపల్లి గీత నామినేషన్



విశాఖపట్నంః జన జాగృతి పార్టీ అధ్యక్షురాలు కొత్తపల్లి గీత సోమవారం కలెక్టర్ కార్యాలయంలో విశాఖపట్నం ఎంపీ సీటుకు నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా సూర్యాబాగ్‌లోని ఎమ్మార్వో కార్యాలయంలో విశాఖ దక్షిణ ఎంఎల్ఎ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా సంపత్ వినాయకుడి ఆలయానికి, సింహాచలం ఆలయానికి, సాయిబాబా టెంపుల్ నుండి సందర్శించారు.

## ఓటు వేసి వాసుపల్లి రుణం తీర్చుకుందాం

### టీడీపీ నాయకురాలు గనగళ్ల సత్యవతి



డాబాగార్డెన్స్ : విశాఖ దక్షిణ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు మరల ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించి విశాఖ దక్షిణ ప్రజలందరూ రుణం తీర్చుకోవాలి అంటూ కనకమహాలక్ష్మి ఆలయ ట్రస్టీ, టిడిపి మహిళా నగర ఉపాధ్యక్షురాలు, రేణుక ఎల్లమ్మ ఆలయం ఉపాధ్యక్షురాలు గనగళ్ల సత్యవతి పిలుపునిచ్చారు. సత్యవతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేగా వాసుపల్లి గెలవాలంటూ దక్షిణ నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గనగళ్ల సత్య మాట్లాడుతూ తమ నాయకుడు వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణంలో మహిళలందరికీ పెద్దన్నగా అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు, అన్ని వర్గాలను కలుపుకుని వెళ్ళటంలో వాసుపల్లి ప్రధముడని ఆమె కొనియాడారు. ఎల్లప్పుడు వాసుపల్లి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా గనగళ్ల సత్య పేర్కొన్నారు. తమ నాయకుడు వాసుపల్లికి ఏ పదవి ఇచ్చినా తామందరికీ వచ్చినట్లే అని ఆనందాన్ని వెలుబుచ్చారు. వాసుపల్లి గణేష్ కుమార్ లాంటి చక్కటి వ్యక్తిత్వం ఉన్న నాయకుడుని అందించినందుకు వాసుపల్లి కుటుంబ సభ్యులకు కూడా గనగళ్ల సత్యవతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటువేయండి

### టీడీపీ అభ్యర్థి కిడారి శ్రావణ్ కుమార్



అనంతగిరిః మండల కేంద్రం అనంతగిరిలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి ముసలి వారికి పెన్షన్ రెండు వేల రూపాయలు , మహిళా సోదరీమణులకు పసుపు కుంకుమ , రైతులకు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పలు కార్యక్రమములు చేసారని చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి చెబుతూ అరకు నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేయుచున్న కిడారి శ్రావణ్ కుమార్ గుర్తు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేస్తూ కొత్తవలస లక్ష్మీపురంనుంచి గ్యాస్ గొడౌను వరకు ర్యాలీగా వెళ్లారు ఈ కార్యక్రమమునకు కు అనంతగిరి మండలమునకు చెందిన 24 పంచాయతీల నుంచి కార్యకర్తలు నాయకులు తరలివచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనంతగిరి , గుజ్జల పైడితల్లి జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు కొట్యాడ అప్పారావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంటి పర్తి బుచ్చిబాబు స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ బూరిజ లక్ష్మి అరకు మాజీ సర్పంచ్ గులాబీ రఘునాథ్ మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శిరగంమునాయుడు పెద్ద బిడ్డ ఎంపీటీసీ సోము నాయుడు జన్ని అప్పారావు జోగులు మండల తెలుగుదేశం పార్టీ బిసి అధ్యక్షు డు వీరమల్లశివ శంకర రావు మహిళా నాయకురాలు పెరుమాల్ల నిర్మల తడబరిక ముత్యాలమ్మ దొన్ను నరాజి దయానిధి పాల్గొన్నారు.

## అధికారంపై ఆశ తప్ప.. ప్రజలపై మమకారం లేదు

విశాఖపట్నంః జగన్‌కు అధికార పీఠంపై ఆశ తప్ప దేశ ప్రజలపై మమకారం లేనేలేదని తెలుగుదేశం పార్టి నేతలు విమర్శించారు.. విశాఖ పార్లమెంటరి పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆపార్టి విశాఖ పార్లమెంటరి నియెజకవర్గం పరిశీలకుడు శాసనమండలి సభ్యుడు చిక్కాల రామచంద్రరావు. జహీర్ అహ్మద్‌లు మాట్లాడారు.. చిక్కాల మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం హుద్‌హుద్ తూఫాన్ తురువాత ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన చోరవతో నేడు విశాఖ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు, లోటు బడ్జెట్‌లో కూడా ఆంధ్ర ప్రదేశ్ లో అభివృద్ది సంక్షేమ కారక్రమాలతో పాటు పూర్తి స్థాయిలో ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలు చేసిన ఘనత తమకే దక్కిందన్నారు.. చెట్లు పెంచే నాయకుడు కావాలో అదే చెట్లను నరికివేసే నాయుకుడు కావాలో విశాఖ ప్రజలు నిర్ణయించుకోవాలని చిక్కాల విజ్ఞప్తి చేసారు..

డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో విశాఖ నుండి పోటి చేసి వైసిపి గౌరవ అధ్యక్షురాలు విజయమ్మ హుద్‌హుద్ తూఫాన్ సమయంలో సర్వం కోల్పోయిన విశాఖ ప్రజలను కనీసం పరామర్శించడానికి కూడా రాలేదని, దినిని విశాఖ ప్రజలు ఎన్నటికి మరిచిపోరన్నారు.. రాజకీయాల్లో గెలుపు ఒటములు సహజమని కాని తమను ఒడించిన విశాఖ ప్రజలను కించపరిచే విదంగా వైసిపి అభిమానులు నాడు వ్యవహారించారని గుర్తుచేసారు. ఇలాంటి సంఘటనలు ఆపార్టి నేతల స్వభావాన్ని తెలియజేస్తున్నాయన్నారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కూడా మన విశాఖపై కక్షపూరితంగా వ్యవహారించి తూఫాన్ సహాన్ని కూడా అందించకుండా చేసిందని వేల కోట్లలో నష్టం జరిగితే కేవలం 450 కోట్లు ఇచ్చారన్నారు,

కనీసం తక్షణ సహాయంగా వెయ్యి కోట్లు అందిస్తామని చేప్పిన ప్రదాని మోది మటతప్పి మోసగించారని విమర్శించారు.. విశాఖ ప్రజలు ఆనాటి పరిస్తితిని గుర్తించి మోదికి వత్తాసుపలుకుతున్న జగన్‌కు బుద్ది చెప్పాలన్నారు. విశాఖ మన్యంలో పర్యటను వచ్చిన జగన్ గిరిజనులు మెసగించే విదంగా బాక్సైట్ తవ్వకాలు జరగకుండా అడ్డుకుంటామని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జనగ్ తండ్రి రాజశేఖర్ రెడ్డి బాక్సైట్ తవ్వకాలకు జివోలు ఇచ్చి బాక్సైట్ పరిశ్రమలకు అనుమతలు ఇచ్చారని గుర్తుచేసారు, తెలుగుదేశం పార్టి అదికారంలోకి వచ్చిన తరువాత జివోలను రద్దుచేసిందని గుర్తుచేసారు, గత 5 సంవత్సరాల తెలుగుదేశం పార్టి ప్రభుత్వపాలనలో బాక్సైట్ ను తవ్వినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు...

విశాఖ పార్లమెంట్ స్థానం నుండి పోటి చేస్తున్న అభ్యర్దుల్లో స్థానికుడు, విద్యావంతుడు అయిన శ్రీభరత్‌కు ప్రజలు మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేసారు.. గ్రామ స్వరాజ్యం తెస్థానన్న జెడి లక్ష్మినారాయణ విశాఖ పార్లమెంట్ నుండి ఎందుకు పోటి చెయాల్సి వస్తుందో ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల సమయంలో సూట్ కెస్ తో దిగి తరువాత విశాఖ ప్రజల సమస్యలను పట్టించుకోపోవడం వలస నేతలకు అలవాటుగా మారిందన్నారు.. రాయలసీమను వదిలి ఆయన విశాఖలో పోటికి ఎందుకువచ్చారో చెప్పాలన్నారు.. అదే విదంగా వైసిపి అభ్యర్ది యంవివి సత్యనారాయణపై తనకంటే పోలిస్ లకే బాగా తెలుసునని ఈవిషయాలను ప్రజలు తెలుసుకోవాలంటే పోలిసులను అడిగితే చెబుతారని ఆయన ఎందుకు జైలుకు వెళ్లారో చెప్పాలన్నారు.. సమావేశంలో రైల్వే కార్మికుల సంఘం అద్యక్షుడు చలసాని గాంధితి తెలుగుదేశం పార్టి ముఖ్యనాయకులు పాల్గోన్నారు.

## వైసిపిలో చేరిన టీడీపీ కార్యకర్తలు



నర్సీపట్నంః టీడీపీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ దాడి బుజ్జి తన అనుచరులతో సోమవారం వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్ ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా గణేష్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే విధంగా 3, 4, 11వ వార్డులకు చెందిన 100 మంది టీడీపీ కార్యకర్తలు గణేష్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి కనీస గౌరవం దక్కడం లేదని, అందులో పార్టీ మారినట్లు తెలిపారు. పార్టీ విజయానికి తామంతా పని చేస్తామని తెలిపారు.

## మద్యం అక్రమంగా తరలిస్తే చర్యలు

రోలుగుంటః ఎన్నికల నేపథ్యంలో మద్యం అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్సై ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్రమ మద్యం, కల్తీ మద్యం, ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం, గంజాయి, సారా ఎవరైనా కలిగి ఉంటే అందించాలన్నారు. మద్యం ప్రలోభానికి లోనై ఓటు హక్కు దుర్వినియోగం చేసుకోవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామాల్లో బెల్టు దుకాణాలు నిర్వహించరాదని తెలిపారు.

## 16 లీటర్ల నాటుసారా స్వాధీనం

రావికమతంః మండలంలోని కొత్తకోట పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు గ్రామాల్లో 16 లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకొని, ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టుకు పంపించినట్లు ఎస్సై శేఖరం తెలిపారు. టి.అర్జాపురం, మర్రివలస, పి.పొన్నవోలులో ముగ్గురి నుంచి సారా స్వాదీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై శేఖరం తెలిపారు.

## అటవీ చట్టాలపై అవగాహన



కొయ్యూరుః కొండ పోడులు తగులబెట్టిన, కొండు పోడులు నరికిన అటవీ జంతువులను వేటాడిన కేసులు నమోదు చేస్తామని కొయ్యూరు ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎస్.చిరంజీవి తెలిపారు. కొయ్యూరు, రాజేంద్రపాలెం గ్రామాల్లో ఆటోలపై అటవీ చట్టాలపై కొండపోడులపై అవగాహన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అడవిలో చుట్ట, బీడి కాల్చి వేయరాదన్నారు. కొండ పోడు భూముల్లో ఎండుటాకులు తగులబెట్టడం వల్ల విలువైన అడవులు నాశనం అవుతున్నాయన్నారు. ఇలా ఎవరైనా చేస్తే చట్ట ప్రకారం శిక్షింపబడతారన్నారు. కాబట్టి విలువైన అడవులు కాపాడటం అందరి కనీస బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ బీట్ ఆఫీసర్లు ఎల్.గంగరాజు, డి.బంగారయ్యతో పాటు ఎబిఒ ఎం.మహతి పాల్గొన్నారు.

## మాధవనగరంలో ఊపందుకున్న ప్రచారం

- టీడీపీ సంక్షేమ పథకాలు ఇంటింటికీ వివరించారు
- 'దేశం' నాయకుడు కశింకోట గోవిందు

నాతవరంః నాతవరం మండలం మాధవనగరం గ్రామంలో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఎన్నికల సమయం తక్కువ ఉండటంతో మాధవనగరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కశింకోట గోవిందు ముమ్మర ప్రచారం చేపట్టారు.ప్రతీ ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్ధమయ్యే రీతిలో వారికి వివరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి పనులు చూసి వీరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అయ్యన్నపాత్రుడుని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు.

మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే అయ్యన్నను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## టీడీపీ నుండి విజయ్ అదనపు నామినేషన్



నర్సీపట్నంః టీడీపీ నుండి అదనపు నామినేషన్‌ను అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్ సోమవారం నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారి గోవిందరావుకు నామినేషన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ టీడీపీ నుండి అదనపు నామినేషన్ వేస్తున్నానన్నారు. అయ్యన్నపాత్రుడు నామినేషన్ వేసిన రోజు వేయాల్సి ఉండగా ఆ సమయంలో వేయడానికి కుదరకపోవడంతో ఇప్పుడు వేసినట్లు చెప్పారు.

## నిలిచిన తాగునీటి సరఫరా

యలమంచిలి రూరల్ః పట్టణంలోని తులసీనగర్ శివారు ప్రాంతానికి పది రోజులుగా తాగునీరు సరఫరా నిలిచిపోయింది. ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ సమస్య పరిష్కారానికి అవసరమైన పైపులు ఇస్తామని ఆడారి ఆనంద్‌కుమార్ చెప్పినా మున్సిపల్ అధికారుల్లో మాత్రం చలనం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 31న నూకాంబిక పండుగ

రోలుగుంటః మండలంలోని కొవ్వూరులో ఈ నెల 31న నూకాంబిక పండుగ జరగనున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ కోలిపల్లి ఈశ్వరరావు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రోజు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం అన్నసమారాధాన నిర్వహిస్తామన్నారు.


## జివిఎంసి గ్రీవెన్సుకు 30 ఫిర్యాదులు



విశాఖపట్నం: జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 30 ఫిర్యాదులు అందాయి.

జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 30 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 18 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 5, నాలుగవ జోన్‌కు సంబంధించి 3, ఆరవ జోన్‌కు సంబంధించి 3, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 5, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి ఒకటి, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 7, అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విభాగానికి సంబంధించి ఒకటి, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 6, ఇతరులకు సంబంధించి 9 పిర్యాదులు అందాయి.

## డయల్ యువర్ కమిషనర్‌కు 16 ఫిర్యాదులు



విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి ఏడు, రెండవ జోన్‌కు సంబంధించి మూడు, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఆరవ జోన్‌కు సంబంధించి రెండు అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# విజయభాను

## సంపాదకీయం

### అంతా నిర్దోషులే!

సంఝౌతా తీర్పు వెలువడిన వెంటనే పాక్‌లోని భారత రాయబారిని పిలిచి పాక్ ప్రభుత్వం నిరసన వ్యక్తం చేసింది. ఎన్ఐఏ లాంటి దర్యాప్తు సంస్థకు అంతర్జాతీయంగా గౌరవ ప్రతిష్ఠలున్నాయి. నేర పరిశోధనలు, తీర్పులపై రాజకీయాల ప్రభావం ప్రమాదకరం. నిష్పాక్షికమైన దర్యాప్తులు, నిఖార్సైన తీర్పులతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య సౌధంగా భారత్ తన కీర్తిని నిలుపుకోవాలి. ప్రజలకు రాజ్యాంగ వ్యవస్థలపై విశ్వాసం పెంపొందించాలి. పేలుళ్లు వాస్తవం. పదుల సంఖ్యలో ప్రాణాలుపోయింది వాస్తవం. కానీ దోషులే లేరు! ఇదీ సంఝౌతా ఎక్స్‌ప్రెస్ పేలుళ్ల కేసు తీర్పు సారాంశం! పన్నెండేండ్ల కిందట సంఝౌతా ఎక్స్‌ప్రెస్ పేలుళ్ల కేసులో ముద్దాయిలుగా ఉన్న ప్రధాన నిందితుడు అసిమానందతో పాటు మరో ముగ్గురు నిర్దోషులుగా విడుదలయ్యారు. ప్రాసిక్యూషన్ వారు సరియైన సాక్ష్యాధారాలు చూపెట్టలేకపోయినందున కేసును కొట్టి వేస్తూ, నిందితులందర్నీ విడుదల చేస్తున్నట్లు ప్రత్యేకకోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. ఎప్పటిలాగే సుదీర్ఘ విచారణ తర్వాత కూడా తమకు న్యాయం జరుగలేదని బాధితులు వాపోతున్నారు. ఎట్టకేలకు తమకు న్యాయం దక్కిందని నిందితులుగా పరిగణింపబడినవారు చెబుతున్నారు. 2007 ఫిబ్రవరిలో పంజాబ్‌లోని పానిపట్ దగ్గర ఢిల్లీ నుంచి పాకిస్థాన్‌లోని లాహోర్ వెళ్తున్న సంఝౌతా ఎక్స్‌ప్రెస్‌లో భీకర పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 68 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఎక్కువ శాతం పాకిస్థానీయులు కాగా, కొంతమంది భారతీయులూ ఉన్నారు. ఎప్పటిలాగే ఈ పేలుళ్లకు కారకులుగా ముస్లిం ఉగ్రవాద గ్రూపులనే అనుమానించారు. కానీ కాలక్రమంలో ప్రతిష్ఠాత్మక దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ విచారణ లో పేలుళ్లకు హిందూ తీవ్రవాద గ్రూపు సభ్యులు కారకులుగా తేలింది. దీంతో ఆ దిశగా దర్యాప్తు కొనసాగి అసిమానందతో పాటు మరికొందరు అరెస్టు అయ్యారు. ఇంతకుముందు జరిగిన మాలేగాం, అజ్మీర్ దర్గా, హైదరాబాద్‌లోని మక్కామసీదు పేలుళ్లకు హిందూ అతివాదులే బాధ్యులని ఎన్ఐఏ ధృవీకరించింది. అందుకు బాధ్యుడు గా, ప్రధాన నిందితుడిగా నవకుమార్ సర్కార్ అలియాస్ అసిమానందతో పాటు మరికొంత మందిని అరెస్టు చేసింది. ఈ అన్ని కేసుల్లోనూ అసిమానంద నిర్దోషిగా విడుదల కావటం గమనార్హం. సంఝౌతా ఎక్స్‌ప్రెస్ పేలుళ్ల కేసులో అసిమానంద నిర్దోషిగా విడుదల కావటంపై బాధితుల్లోనే కాదు, ప్రజాస్వామికవాదుల్లో కూడా పెద వి విరుపు కనిపిస్తున్నది. దేశంలో గత దశాబ్దకాలంగా హిందు మెజారిటీవాదంతో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ఈతీర్పు ఊహిం చిందే అన్నంతగా భావనలు వ్యక్తం కావటం లౌకిక ప్రజాస్వామిక వ్యవస్థకు మంచి పరిణా మం కాబోదు. ముంబాయి ముట్టడి, పార్లమెంటుపై దాడి, పఠాన్‌కోట్ ఏర్‌బేస్‌పై టెర్రరిస్టుల దాడి తర్వాత దేశంలో ఏమూల పేలుళ్ల శబ్దం వినిపించినా అందరిచూపులు ఒకవైపే మరల డం సహజమైపోయింది. ఎక్కడ పేలుళ్లు సంభవించినా ముస్లిం ఉగ్రవాద గ్రూపుల దుశ్చర్యగా భావిస్తూ ఎందరో ముస్లిం యువకులను అనుమానితులుగా అరెస్టు చేయటం పరిపాటైంది. ఆ క్రమంలోనే 2006లో 37 మంది మరణానికి కారణమైన మాలేగాం పేలుళ్ల కేసులో 9మంది ముస్లిం యువకులను మహారాష్ట్ర ఉగ్రవాద వ్యతిరేక బృందం అరెస్టు చేసింది. ఆ తర్వాత సీబీఐ కూడా దాన్నే నిర్ధారించింది. 2007 మేలో జరిగిన మక్కామసీదు పేలుళ్ల కేసులో తొమ్మిది మంది చనిపోయారు. ఇదే ఏడాది అక్టోబర్‌లో జరిగిన అజ్మీర్ దర్గా పేలుళ్లలో ముగ్గురు చనిపోయారు. ఈ కేసులన్నింటిలో ముస్లిం యువకులనే అనుమానితులుగా అరెస్టు చేశారు. ఈ పరిస్థితుల్లో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టడంతో ఈ పేలుళ్లన్నింటికీ హిందు తీవ్రవాద గ్రూపు కారణమని తేలటంతో దేశమంతా నెవ్వెరపోయింది. మన న్యాయస్థానాల్లో ఏండ్ల తరబడి విచారణలు కొనసాగటం, తీర్పులు వెలువడటం రివాజే. ఈ సుదీర్ఘ విచారణ కారణంగా నిజమైన నేరస్తులు తప్పించుకుంటున్నట్లే, కేవలం అనుమానితులుగా ఏండ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న దుస్థితి ఉన్నది. ఎన్ఐఏ చేపట్టిన 187 కేసుల్లో న్యాయస్థానాల్లో 95శాతం కేసుల్లో నేరం రుజువై దోషులకు శిక్షలు ఖరారయ్యాయి. అయితే ఇప్పుడు ఎన్ఐఏ దర్యాప్తు సంస్థగా చేపట్టిన కేసులో ముద్దాయిలంతా నిర్దోషులుగా తేలటం జాతీయ దర్యా ప్తు సంస్థ పనితీరుపైనే నీలినీడలు కమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. సంఝౌతా కేసులో సాక్షులంతా ఎదురుతిరిగారు. ప్రధానసాక్షిగా ఉన్న సునీల్ జోషి అనుమానాస్పదస్థితిలో హత్యకు గురయ్యాడు.



3 వ వార్డ్ వివేకానంద నగర్ లో జరిగిన బహిరంగ సభ లో విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి సీఎం చేయాలని పార్టీ అభ్యర్థులు ను గెలిపించాలని కోరారు. ే

ఎద బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలంటే అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి mvv సత్యనారాయణ , పార్లమెంట్ అధ్యక్షుడు తైనాల విజయ్ కుమార్ , వార్డ్ అధ్యక్షుడు కనకరాజు, వివిధ విభాగాల ముఖ్య నాయకులు, స్థానిక వైసీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు..



విశాఖ దక్షిణ నియోజకవర్గం రైల్వే న్యూకాలనీ కాంగ్రెస్ అభ్యర్థిగా హైదర్ సింకా నామినేషన్ చౌల్ట్రీ ఎమ్మార్వో ఆఫీసులో దాఖలు చేశారు. అభిమానులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో తరలిరాగా జగదాంబ జంక్షన్ మీదుగా భారీ ర్యాలీతో బయలుదేరి వెళ్లారు.



వైయస్సార్ సీపీ పెందుర్తి నియోజకవర్గంలో పలువురు చేరారు ప్రముఖ న్యాయవాది మళ్ల తులసిరామ్ పార్టీలో చేరారు.నియోజకవర్గ అభ్యర్థి ఆదిప్ రాజ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చొక్కకుల వెంకటరావు, కొయ్య ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలోకి కొనసాగుతున్న వలసలు



అచ్యుతాపురం : జనసేనలోకి వలసలు కొనసాగుతున్నాయి . సోమవారం మండలంలో పూడిమడక గ్రామం నుండి అదిక సంఖ్యలో ఇతర పార్టీల నుండి యువకులు జనసేనపార్టీ యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ సమక్షములో జనసేనపార్టీ లో చేరారు. వారికి సుందరపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఎరిపల్లి కిరణ్ తదితరులు ఉన్నారు.

## 49 వ వార్డు లో భారతీయ జనతా పార్టీ విస్తృత ప్రచారం



ములగాడ : జీవీఎంసీ 49 వ వార్డు మల్కాపురం భారతీయ జనతా పార్టీ వార్డు అధ్యక్షులు పంచదార్ల అప్పలరాజు ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు అనంతరం మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్టీ ని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారు తెలుగుదేశం పార్టీ సంకలో బిడ్డగా ఉంటూ పార్టీని మోసం చేసిందని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి సరైన బుద్ధి చెప్పాలని ఉద్దేశ్యంతో పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఈరోజు బుద్ధ చంద్రశేఖర్ నామినేషన్ వేసిన సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం అన్ని వార్డుల్లో విస్తృత ప్రచారం చేస్తామని ప్రజలకు న్యాయం జరిగే విధంగా పోరాడతామని రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలకు బుద్ధి చెప్పి బిజెపి పార్టీ కమలం గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేసి పార్టీని విజయంలోకి తీసుకొని రావాలని పార్టీ గురించి ఇప్పటి వరకు పార్టీ నమ్ముకొని ఎన్నో సేవలు అందించామని పార్టీకి ఒక సైనికుడిలా కష్టపడుతున్నామని రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు గురించే పోరాడతామని అన్నారు ఈ కార్యక్రమంలో లో భారతీయ జనతాపార్టీ నాయకులు చిన్న వాసు గోవిందా గణేష్ సత్యనారాయణ అధికశాతంలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమిలి డివిజన్ 23వ వార్డు గొల్లలపాలెంలో ఇంటింటి ప్రచారం

భీమునిపట్నం : భీమిలి అసెంబ్లీ నియోజిక వర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి) సోమవారం ప్రచారంలో భాగం గా భీమిలి డివిజన్ 23 వ వార్డు గొల్లలపాలెం లో ఇంటింటి ప్రచారం చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికొద్ది రోజులలో రాజన్న రాజ్యం వస్తోంది అని ప్రతి పేదవానికి ప్రతి సంక్షేమ పథకం అందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ వంగపండు ఉష (రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్) పాటలు పాడి అలరించారు. , యాదవ సంఘం నుండి ఆవాలు సూరిబాబు మరియు అనుచరులు వైస్సార్సీపీ లోకి చేరారు. వీరికి అవంతీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు.అలాగే ఈ కార్యక్రమంలో రామసూరప్పడు, ఎరయ్య రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అక్కరమాని మంగ రాజు , అక్కరమాని రామునాయుడు, అల్లిపిల్లి నరసింగ రావు, పాసి స్వర్ణ లత,తడిత్యరులు పాల్గొన్నారు.

## జాతిఔన్నత్యం కోసమే రాయాలి జైత్రయాత్రలు



రాజాం: శ్రీకృష్ణదేవరాయలు తొలిసారిగా చేసిన కళింగ దండయాత్ర అయినా ఆఖరున బహమనీ సుల్తానులపై చేసిన జైత్రయాత్ర అయినా తెలుగువారి తెలుగు తేజాన్ని చిరకాలం చరిత్రలో నిలపడానికృనని రాజాం రచయితల వేదిక నిర్వాహకుడు గార రంగనాథం తెలిపారు. ఆదివారం స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో రాజాం రచయితల వేదిక నెలవారీ సాహిత్య సమావేశం జరిగింది. ఆసమావేశంలో ఆయన ముఖ్య వక్తగా ఆముక్తమాల్యద-రాయలవారి జైత్రయాత్రలు అనే అంశంపై ప్రసంగించారు. దక్షిణ భారతదేశం నుండి మహమ్మదీయుల్ని తరిమి కొట్టడానికిబహమనీ సుల్తానులతో రాయలు యుద్ధాలు చేశాడని, నెల్లూరు జిల్లాలో గల ఉదయగిరి దుర్గం మొదలు ఒరిస్సాలోని కటకం వరకు కళింగదేశ దండయాత్ర చేయడానికి తెలుగు భాషమీది అభిమానమే కారణమని ఆయన విశ్లేషించి చెప్పారు. ఆయన కాలం నాటి తెలుగు వైభవాన్ని ఆప్పటి పోర్చుగీసు వర్తకులు న్యూనిజ్, పేయజ్ అనువారు పోర్చుగీసు భాషలో రాసి ప్రపంచానికి తెలియ జేశారని రంగనాథం వివరించారు. తెలుగు సాహిత్యానికి తలమానికమైన ఆముక్తమాల్యద ప్రభందాన్ని రాయడం, కవి పండితులను పోషించడం వల్లనే ఆయన సాహితీ సమరాంగణ సార్వభౌముడయ్యాడని రంగనాథం తెలియజేశారు.సాహితీ వేత్త ఆల్తి మోహనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, వంజరాపు సత్యం, ఒమ్మి రమణమూర్తి, పిళ్ల తిరుపతిరావు, అజ్జాడ త్రినాధరావు, మాణిక్యం దుర్గారావు, సాకేటి కళ్యాణమ్మ, పొదిలాపు శ్రీనివాసరావు, బూరాడ సింహాచలం, పెంకి చైతన్యకుమార్, కుదమ తిరుమలరావు, వి.రామకృష్ణంనాయుడు, ఉరిటి గున్నేశ్వరరావు, రెడ్డి మోహనరావు తదీతరులు పాల్గొన్నారు.

## బాణాసంచా తయారీలో అగ్నిప్రమాదం

### ఏడుగురికి తీవ్రగాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం



సబ్బవరం : బాణా సంచా తయారీలో అగ్నిప్రమాదం ఏడుగురికి తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి. మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో సోమవారం ఉదయం భూలోకమ్మ ఫైర్‌వర్క్స్ లో ఉదయం పది గంటలకు బాణా సంచా తయారీ చేస్తుండగా అగ్నిప్రమాదం సంభవించిందని సిఐ కె.శ్రీనువాసరావు విలేకర్లకు తెలిపారు. ఈ సంఘటనలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. గతంలో 2012లో ఇదే ఫైర్‌వర్క్‌లో ప్రమాదం సంభవించిందని అప్పుడు ఇద్దరు చనిపోయారని తెలిపారు. బాణాసంచా తయారీ చేస్తున్నప్పుడు కెమికల్ రియాక్షన్ అయి తీవ్రంగా అగ్నిప్రమాదం జరిగిందని తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన వారు 6 గురికి తీవ్ర గాయాలయ్యాయని ఉపాధి కోసం వచ్చిన ఒకరికి తీవ్రగాయాలయ్యాయని తెలిపారు.. గాయలయిన వారు దాసరి సత్యం, దాసరి గంగమ్మ(49)

డాసరి రాములమ్మ (30) దాసరి కోటయ్య (25) దాసరి అంకుల్ (32)దాసరి కనకరాజు(30)సింగంపల్లి దుర్గారావులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని సమాచారం అందిన వెంటనే ఫైర్ సిబ్బంది ,పోలీస్ సిబ్బంది 108 వాహనంలో కెజిహెచ్‌కు వెనువెంటనే తరలించామని తెలిపారు. ఇద్దరి పరిస్థితి తీవ్ర విషమంగా ఉందని సిఐ కె శ్రీనువాసరావు తెలిపారు.





తూర్పు నియోజకవర్గం 16 వ వార్డు అధ్యక్షులు పీతల గోవింద్ అద్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిఅక్కరమాని విజయనిర్మలగారు మరియు నగరఅధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రతి గడపకి ప్రచారం నిర్వహించిచడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేట్ సారిపిల్లి రమణ తదితరులు పాల్గొన్నారు....

## ధోనీ రికార్డు అధిగమించిన పంత్

ముంబయి: ఐపీఎల్‌లో ధోనీ రికార్డును రిషభ్ పంత్ అధిగమించాడు. ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన తొలి మ్యాచ్‌లో పంత్ విధ్వసంకర బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో 18 బంతుల్లో 50 పరుగులు చేశాడు. దీంతో 2012 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ పై చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ చేసిన వేగవంతమైన అర్ధశతకం (20 బంతుల్లో) రికార్డుని పంత్ అధిగమించాడు.



మన ఎం వి వి సత్యనారాయణ గారి ప్రచారం లో పాల్గొన్న కమెడియన్ సత్యం రాజేష్

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

ప్లాట్లు అమ్మకంనకు గలవు
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:
9866955823; 8247641310

# భీమిలి బరిలో స్వతంత్ర అభ్యర్థిగా మధురవాడ యువకుడు



మధురవాడ : సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసేందుకు మధురవాడ ప్రాంతా నికి చెందిన కూన బాబు రావు సోమవారం భారీ ద్విచక్ర వాహన ర్యాలీతో నామినేషన్ వేశారు.

5వవార్డు శివశక్తినగర్ ప్రాంతానికి చెందిన బాబురావు వైద్యరంగంలో విధులు నిర్వ హిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదప్రజలకు అండగా నిలిచినా కూన బాబురావు శివశక్తినగర్ నుంచి కొమ్మాది కూడలి మీదుగా 200లకు పైగా ద్విచక్రవాహనాల ర్యాలీతో భీమిలిలో నామినేషన్ పాత్రలను రిటర్నింగు అధికారికి దాఖలు చేశారు.

ఈ సందర్భముగా బాబురావు మాట్లా డుతూ భీమిలి నియోజక వర్గానికే గెలుపు ఓట ములు నిర్ణయించే మధుర వాడ ప్రజలు నన్ను తప్పక ఆదరిస్తారని అందుకే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు ముందుకు వచ్చానని తెలిపారు.

# అనంతగిరిలో సిపిఐ నాయకులు కార్యకర్తలు ర్యాలీ



అనంతగిరి : మండల కేంద్రంలోని అనంతగిరిలో సిపిఐ నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు సిపిఐ నాయకులు జనసేన తరపున పోటీ చేస్తున్న కిల్లో సురేంద్ర కు ఓటు వేసి గెలిపించాలని నినాదాలు చేస్తూ సంతలో ప్రచారం సీనియర్ ప్రచారం ఈ కార్యక్రమంలో కిలో మొసియా జ్యేష్ట వెంకట రమణ పాల్గొన్నారు.

# తాగునీరు లేక ఇబ్బందులు

అనంతగిరి : అనంతగిరి మండలములోని కొండిబ పంచాయతీల్లో గల దముకు గ్రామంలో తాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి కాలం అవటం వలన గ్రావిటీలో నీరు రాక బోర్లు కూడా పాడైపోయి నీటి గురించి ప్రజలు చాలా అగచాట్లు పడుతున్నారు. సోమవారం అనంతగిరి ఎంపీడీవో ఏవివి కుమార్‌కి గ్రామస్తులు అశోకు, కె.సత్యవతి వచ్చి వారితో పాటుగా గ్రామస్తులు మంచినీరు పునరుద్ధరించాలని వినతి పత్రం ఎంపీడీవో ఏవివి కుమార్‌కు ఇచ్చారు. అతను వెంటనే పరిశీలించి త్రాగునీటి నిమిత్తం బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు.

## అయ్యన్నకే మా మద్దతు
### బ్రాహ్మణ పురోహిత, అర్చక సంక్షేమ సంఘం

నర్సీపట్నం : టీడీపీ అభ్యర్థి మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడుకే తమ మద్దతు అని బ్రాహ్మణ పురోహిత, అర్చక సంక్షేమ సంఘం వారు పేర్కొన్నారు.

## ధర్మశ్రీ నామినేషన్‌కు
# తరలిన నాయకులు

రోలుగుంట : వైసిపి చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ నామినేషన్ కార్యక్రమానికి రోలుగుంట మండలం అడ్డసరం పంచాయతీ నుండి సుమారు 200మంది చోడవరం కార్యక్రమానికి తరలివెళ్లారు. గ్రామ నాయకులు రామనాయుడు, కృష్ణ ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

## అనంతగిరిలో
# వైసీపీ కార్యకర్తల ర్యాలీ

అనంతగిరి : మండల కేంద్రంలోని అనంతగిరిలో సోమవారం వైసీపీ పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసి సుమారు 500 మంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చిట్టి పాల్గొని వైసీపీ అభ్యర్థిగాగా నిలబడి ఆయనకు ఆయన గుర్తు ఫ్యాన్ పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నినాదాలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు శక్తి ఆనంద్ అనంతగిరి పంచాయతీ మాజీ సర్పంచ్ శెట్టి నీలవేణి పాల్గొన్నారు. పాల్గొణ గెలిపించినట్లయిన అనంతగిరి మండలమును అన్ని విధములుగా అభివృద్ధి జరుగుతుందని నాయకులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలంలో గల 24 పంచాయతీలలో గల వైసీపీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో
# జనసేనకి పేరుగుతున్న జనాధరణ
### సుందరపు అధ్వర్యంలో పలువురు పార్టీలో చేరిక



యలమంచిలి : జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలు మెచుకొని రైతులకు రూ. 3 వేల పెన్షన్‌ను మహిళలకు నెలకు 2500 పదకాలుకు అకర్షితులై అధిక సంఖ్యలో ప్రజలు జనసేన పార్టీలో సుందరపు విజయ్‌కామర్ అధ్వర్యంలో చేరుతున్నారు.ఇప్పటికె జనసేన ఎమ్మెల్యే అభ్యర్ధి సుందరపు విజయ్‌కుమార్ కుటింబికులు నామినేషన్‌కు ముందే నియోజక వర్గంలో నాలుగు మండాలలు సుడీగాలి ప్రచారం నిర్వహించారు. నామినేషన్ అనంతరం జనసేన పార్టీకి అకర్షితులైన వారందరిని పార్టీలో చేర్చుకొంటు ప్రతి గ్రామం మరోసారి ప్రచారం చేసుకొంటు తమ ఓటును గ్లాస్ గుర్తుపై వేసి అకండ విజయం చేకూర్చాలని కోరుతున్నారు. జనసేన అధికారంలోకి వస్తే బడుగు బలహిన వార్గల వారికి సరైన సామాజిక సహకారం అందుతుందని అందుకే జనసేన పార్టీని గెలిపించాలని సుందరపు విజయ్‌కుమార్ ప్రజలకు పిలుపునిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్జిపర్తి శ్రీనివాసరావు భారీ ఊరేగింపుతో నామినేషన్ పత్రాలు సమర్పణ



నామినేషన్ వేసేందుకు ఊరేగింపుగా వెళ్తున్న తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వజ్జిపర్తి శ్రీనివాసరావు

విశాఖపట్నం : తూర్పు నియోజకర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్జిపర్తి శ్రీనివాసరావు సోమవారం చినవాల్తేరు నుండి భారీ ఊరేగింపుతో బయలుదేరి సిరిపురం, జగదాంబ మీదుగా కలెక్టర్ ఆఫీస్‌లో ఉన్న రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగేనే ప్రత్యేక హోదా ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని అన్నారు. టీడీపీ, వైసీపీలు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటుందన్నారు. నన్ను గెలిపిస్తే నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE: AT VISAKHAPATNAM**
**O.S.NO.367/2018**
**Between :**
**M/s. Visakha Milk Producers (India) Pvt. Ltd., ...Plaintiff**
**And:**
**M/s. Rainbow Enterprises ...Defendant**
**NOTICE BY WAY OF PUBLICATION**
**To, THE DEFENDANT:**
M/s. Rainbow Enterprises, Rep. by its proprietor, Sri Madala Srinivas, S/o. Venkateswarlu, Hindu, aged 45 years, Regd, Office, Plot No.119,2A, Old Vasavi Nagar, Karkhana, SECUNDERABAD-15
Please take notice that the above O.S.No.367/2018 filed by the plaintiff against the defendant for recovery of due and the same stands posted to **10-04-2019** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **10-04-2019 at 10.30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.
(by Order of the Hon'ble Court)
**R.APPA RAO,**
**Advocate,**
**Sheelanagar,**
**Visakhapatnam-12,**
**Cell No:9963553810**

# చంద్రబాబునాయుడుని మళ్లీ గెలిపిద్దాం



నర్సీపట్నం : నర్సీపట్నం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు సోమవారం పర్యటన చేశారు. మాకవరపాలెం, నాతవరం, గోల్కొండ మండలాలు పర్యటించి ప్రతి ఒక్కరూ మళ్ళీ చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరిచే అనకాపల్లి పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్‌కి, నర్సీపట్నం శాసన సభ్యులుగా పోటీ చేస్తున్న చింతకాయల అయ్యన్నపాత్రుడిని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా బీసీ సంఘాల అధికార ప్రతినిధి దేవగుప్త, రమేష్, ఆరిపాక వాసు, చీపురుపల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యం : ద్రోణంరాజు



విశాఖపట్నం : జగన్‌ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యం అని ద్రోణంరాజు అన్నారు. సోమవారం దక్షిణ నియోజకవర్గంలోని వైశాఖీ జలఉద్యానవనంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దక్షిణ నియో టజకవర్గం శాసనసభ వైసీపీ అభ్యర్థి ద్రోణం రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ మనందరం సమిష్టిగా వైసీపీని గెలిపించి తద్వారా జగన్‌ను ముఖ్యమంత్రి చేయ డానికి లక్ష్యంగా పెట్టుకుందాం అని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రం అభి వృద్ధి కుంటిపడిందని జగన్ ముఖ్యమంత్రి అయితే అభివృద్ధి చెందుతుందని అన్నారు. నన్ను శాసన సభ్యుడిగా గెలిపించి నియో జక వర్గం అభివృద్ధికి చేయూతనివ్వండని అన్నారు. రేపటి నుండి వార్డుల్లో పర్యటించడం జరుగుతుందని చెప్పారు. కార్యకర్తలు అభ్యర్థితో సంబంధం లేకుండా ప్రతి ప్రాంతంలో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వుడా మాజీ చైర్మన్ పీఎస్ఎన్ రాజు, కొండా రాజీవ్‌గాంధీ, పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, నగర వైసీపీ మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, వైసీపీ నాయకులు జాన్‌వెస్లీ, పడాల శ్రీనివాసరెడ్డి, దక్షిణ నియోజకవర్గం మహిళా ఇన్‌చార్జి మొల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.సాయంత్రం 21వ వార్డు పరిధిలో పలు ప్రాంతాలలో ప్రచారం చేశారు. ప్రచారంలో డాక్టర్ పీవీ రమణమూర్తి, మాజీ కార్పొరేటర్ పోలిపిల్లి జ్యోతి, వైసీపీ వార్డు అధ్యక్షుడు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పెద్ద ఎత్తును కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి తెదేపాను గెలిపించండి
## - నర్సీపట్నం తెదేపా అభ్యర్థి అయ్యన్నపాత్రుడు



జంగాలపల్లి సభలో మాట్లాడుతున్న అయ్యన్నపాత్రుడు

మాకవరపాలెం ; తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటి నుంచి గడిచిన ఈ ఐదేళ్లలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి, తెలుగుదేశం పార్టీని గెలిపించాలని నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. మాకవరపాలెం మండలంలో జంగాలపల్లి, పోచినపెద్ది అగ్రహారం, నారాయణరాజుపేట, రాజుపేట గ్రామాల్లో సోమవారం స్థానిక తెదేపా నాయకులు రుత్తల యర్రాపాత్రుడుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ రాజ కీయాలకు అతీతంగా నియోజక వర్గంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేశా మన్నారు. ఆర్థిక లోటులో ఉన్న రాష్ట్రానికి సరైన నాయకత్వం వహించిన చంద్రబాబునాయుడు సంక్షేమ ఫలాలను అందిం చడంలో పూర్తిగా సఫలీకృతు డైనట్లు వివ రించారు. మళ్లీ చంద్ర బాబు అధికారం చేపట్టాలని రాష్ట్ర ప్రజలంతా ఆకాంక్షి స్తున్నారన్న అయ్యన్నపాత్రుడు సైకిల్ గుర్తుకు ఓటేసి, తెదేపా అభ్యర్థులను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు.

వైకాపా అధికారం లోకి వస్తే రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందనే విషయాన్ని ప్రజలంతా గుర్తుంచి, అధికార తెదేపాకు మళ్లీ అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు రుత్తల యర్రా పాత్రుడు అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు ప్రతీ పేదవాడికి చేరుతున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని, అనకాపల్లి తెదేపా ఎంపీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్, నర్సీపట్నం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడుని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో తెదేపా నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు రుత్తల శేషుకుమార్, ఆ పార్టీ నాయకులు పోతల అప్పల నాయుడు, శీరంరెడ్డి సూర్య నారాయణ, అల్లు రామునాయుడు, వబ్బలరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న వార్షిక కళ్యాణం ఏర్పాట్లపై సిబ్బందితో ఈఓ సమీక్ష



సింహాచలం : శ్రీ సింహాద్రిఅప్పన్న కి ప్రతీఏటా నిర్వహించు ప్రధాన ఉత్సవాలలో వకటైన శ్రీ స్వామివారి వార్షికళ్యాణ ఉత్సవాలు మే 14 వ తేదీనుండి 20 వ తేదీవరకు వారం రోజులు పాటు అత్యంత వైభవోపేతంగా సింహాచలం దేవస్థానంవారు నిర్వహించనున్నారు. ప్రధానంగా శ్రీ స్వామి వారి కళ్యాణం రోజున 16 వ తేదీన మంగళవారం సాయంత్రం స్వామివారికి జరుగు రథోత్సవం అనంతరం జరుగు కళ్యాణోత్సవమునకు చేపట్టవలిసిన ఏర్పాట్లు పై సింహాచలం దేవస్థానం ఈఓకె.రామ చంద్రమోహన్ వైదికులు మరియు వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రత్యేకించి భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా కొండపైన కొండ ద్రిగువున చలువ పందిళ్లు , కళ్యాణ వేదిక వద్ద మండపము సెట్ మరియు పూల అలంకరణ, స్వామివారికి కళ్యాణంలో వినియోగించే వస్త్రాలు ,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు కళ్యాణోత్సవం రోజున మధ్యహ్నం రాత్రికి భోజన ఏర్పాట్లు ,విద్యుత్ అలంకరణ, భక్తులకు నీటి సదుపాయం ప్రత్యేకించి రథయాత్రకు రథాన్ని రంగులతో సిద్ధంచేసి రథాన్ని ట్రయిల్ రన్ వేసి ఫిట్ సర్టిపై చేయడం, సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు మరియు ఆహ్వానాలు మరియు ఆహ్వానపత్రికలు సిద్ధం చేయటం శానిటేషన్ మరియు భక్తులకు అర్ధరాత్రి 1 గం వరకు ట్రాన్స్ పోర్ట్ ఏర్పాటు చేయడం మొదలుగు చేయవలసిన ఏర్పాట్లపై అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ కార్యనిర్వాహణాధికారులు ఎంవికెఆచార్యులు, ఆనంద్ కుమార్ , కెకె రాఘవకుమార్, శ్రీనివాసరావు, పులి రాంబాబు, సుపరిండేంట్లు తిరుమలేశ్వరరావు, రమణ, విక్రమ్, బంగారు నాయుడు, రాజేంద్రకుమార్,మహేష్, డిఇలు రమణ, రాంబాబు ,ఏఈలు సన్యాసిరావు (తాతాజీ), మురళీకృష్ణ,అప్పారావు, నాగేశ్వరరావు. స్థానాచార్యులు టిపి రాజగోపాల్, ప్రధాన అర్చకులు గొడవర్తి గోపాలకృష్ణ, శ్రీనివాసా చార్యులు, ఇతర వైధిక సిబ్బంది పాల్గొన్నారు.

# బండారు నామినేషన్‌కు అట్టహాసంగా బయలుదేరిన టీడీపీ శ్రేణులు



సబ్బవరం : పెందుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బండారు సత్యనారాయణమూర్తి సోమవారం ఉదయం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పరవాడ నుండి లంకెలపాలెం మీదుగా ర్యాలీగా సబ్బవరం వచ్చి స్థానిక దుర్గాలమ్మ అమ్మవారి గుడిలో ప్రత్యేకపూజలు జరిపి సబ్బవరం ఎన్టీఆర్ కూడలి నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో బైక్‌లు, కారులు, ఆటోలతో ర్యాలీ అట్టహాసంగా పెందుర్తిలో నామినేషన్ వేయడానికి బయలుదేరారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ నా గెలుపునకు టిడిపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఇంత భారీ ర్యాలీను నేను ఎన్నడూ చూడలేదని నేడు చూసానని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో 2014లో గెలిపించినట్లే ఇప్పడూ గెలిపించాలని కోరారు. నేను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి ,గండి దేముడు, మిడతాడ మహలక్ష్మి నాయుడు, గండి ముత్యాలనాయుడు, భర్నికాన సాయినాధరావు, దొడ్డి ప్రకాష్, శరగడం శంకరరావు, బుచ్చిరాజు, కె శ్రీనువాసరావు గవర అప్పారావు, రేషిపూడి రమణ, పల్లా తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

## యం.యల్.సి. ఎన్నికల

# కౌంటింగ్ సజావుగా జరిగేందుకు సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా



కాకినాడ : ఈ నెల 26వ తేదీ మంగళవారంనాడు తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరిగేందుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ కార్తి కేయ మిశ్రా కోరారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో యం.యల్.సి. ఎన్నికల కౌంటింగ్ పై పోటీలో వున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో నిర్వహించిన అవగాహన సదస్సులో కలక్టరు మాట్లాడుతూ కౌంటింగ్ ను ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు చేపట్టడం జరుగుతుందని, ఈ మేరకు అభ్యర్థులు కౌంటింగ్ విధానం పై అవగాహన కలిగివుండాలన్నారు. ఈ కౌంటింగ్ ను కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్నామని ఈ కౌంటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కౌంటింగ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో జరుగుతుందని, యం.యల్.సి. ఎన్నికల రిటర్నింగు అధికారిగా జిల్లా కలక్టరు వున్నారని ఈ నెల 26వ తేదీ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల నామినేషన్ సూటినీ కూడా వున్నందున రిటర్నింగు అధికారిగా ఆ విధులకు కూడా హాజరు కావల్సివుందని, అందుచేత కౌంటింగ్ హాలులో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అసిస్టెంట్ రిటర్నింగు అధికారులు కౌంటింగు ప్రక్రియను కొనసాగిస్తారని కలక్టరు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను రౌండ్ వారీగా నిర్వహిస్తారని, ప్రతీ రౌండ్ కు 7 టేబుల్స్ ఉంటాయని, వాటిలో అనర్హ మైన ఓట్లను విడిగా చూపడం జరుగుతుందన్నారు. ఓట్ల అర్హతను నిబంధనల మేరకు ఖరారు చేస్తారని కలక్టరు తెలిపారు. అభ్యర్థుల ఎంపిక మొత్తం పోలైన ఓట్లు విభాగించి వాటిని రెండుతో విభాగించి వాటికి ఒకటి కలపడం ద్వారా వచ్చే ఓట్ల ఆధారంగా అభ్యర్థులు ఎంపిక జరుగుతుందన్నారు. మొత్తం ప్రాధాన్యతా క్రమంలో లెక్కించి అభ్యర్థి ఎన్నికను ప్రకటిస్తామని కలక్టరు తెలిపారు. కౌంటింగ్ హాలులో అభ్యర్థులుగా వారి ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ ను పారదర్శకతో నిర్వహిస్తామని కలక్టరు తెలిపారు. ఈ సందర్భంగా కౌంటింగ్ విధానం పై సెట్రాజ్ సిఇఓ ఎస్.మల్లిబాబు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో డిఆర్ఓ యం.వి.గోవిందరాజులు పాల్గొని మాట్లాడుతూ ఉదయం 7 గంటలకే స్ట్రాంగ్ రూమ్ వద్ద అభ్యర్థులుగానీ లేదా వారి ఏజెంట్లుగానీ ఉండాలన్నారు . అదే విధంగా కౌంటింగ్ హాలులోకి సెల్ ఫోన్లు అనుమతించబడవని ఆయన తెలిపారు. అల్పాహారం, భోజనం అన్ని కౌంటింగ్ హాలు బయట ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాలులో అనుమతించబడవని డిఆర్ ఓ తెలిపారు. కౌంటింగ్ నిర్వహణకు ఎ.సి.హాలు :

యం.యల్.సి. ఎన్నికల కౌంటింగ్ కు రంగరాయ వైద్య కళాశాలలోని పరీక్షా హాలులో ఏర్పాటు చేసిన కౌంటంగ్ హాలుకు ఎ.సి. సదుపాయం కల్పిస్తున్నట్లు కలక్టరు తెలిపారు. కౌంటింగ్ హాలుకు ఎ.సి. సదుపాయం కల్పించడం రాష్ట్రంలో నే ప్రథమమని, యం.యల్.సి. కౌంటింగ్ ప్రక్రియ చాలా సమయం పట్టడంతో బాటు వేసవి కాలం మూలంగా ఈ సౌకర్యం కౌంటింగ్ హాలుకు కల్పించామని, కౌంటింగ్ ప్రశాంతంగా జరగడానికి అభ్యర్థులు సహకరించాలని కలక్టరు కోరారు. ఈ కార్యక్రమంలో యం.యల్.సి. అభ్యర్థులు, ఇళ్ళ వెంకటేశ్వరరావు, రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి అడిదాలా రాజాబాబు, అంబేద్కర్ దిద్దే, అడబాల వెంకటేశ్వరరావు, ఇనకోటి కుమార్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రియల్1న ప్రధాని మోడీ రాజమహేంద్రవరం రాక

అమలాపురం :దేశ ప్రధాని నరేంద్రమోడీ ఏప్రిల్ 1వ తేదీన రాజమహేంద్రవరం రానున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్‌కుమార్ తెలిపారు. రాజమహేంద్రవరం స్పిన్నింగ్ మిల్లు గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తారని చెప్పారు. ఈ సభను బీజేపీ నాయకులు, కార్యకర్తలు, శక్తి కేంద్రాల ప్రతినిధులు, బూత్ కమిటీ ఇన్‌ఛార్జిలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమవు తుందని అన్నారు. పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను, అగ్ర కులాల్లోని పేదలకు 10శాతం రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రభుత్వ పథకాలను తన సొంత పథకాలుగా స్టిక్కర్లు ముద్రించుకుని ప్రజలను పక్కదోవపట్టిస్తుందని, టిడిపి మోసాన్ని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకునివెళ్లాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలోని పేదలకు గృహాలు, మరుగుదొడ్లు, మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లోనూ దేశంలో భాజపా ప్రభంజనం సృష్టిస్తుందని నల్లా ధీమా వ్యక్తం చేసారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గం సోమవారం జ్ఞానాపురంలో జనసేన పార్టీ అభ్యర్థి గుంపల గిరిధర్ జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికీ వెళ్లి జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను సీఎం చేయాలని పిలుపునిచ్చారు. నాకు ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశమిచ్చినట్లయితే నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటపట్టించి మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందికుప్ప లో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రచారం

### తెదేపా ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి - నడింపల్లి సుబ్బరాజు



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం కందికుప్ప గ్రామంలో సోమవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నడింపల్లి సుబ్బరాజు ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు సుబ్బరాజు వివరించారు. అనంతరం ముమ్మిడివరం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు.

తాము మళ్లీ అధికారంలోకి రాగానే ప్రజల కోసం పనిచేస్తామని నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు భారీ ఎత్తున చేస్తామని చెప్పారు. పేదల కష్టాలు తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా శ్రమిస్తుందనీ ఇప్పటికే పలు అభివృద్ధి పనులు, అభివృద్ధి పథకాలతో తెలుగుదేశం పార్టీ ప్రజల్లో బలంగా ఉందని తెలిపారు. ఈకార్య క్రమంలో సుబ్బరాజు ఆకాశం శ్రీనివాస్, మేకల మీరా సాహెబ్, గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవ నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం గ్రామానికి చెందిన అడపా.రామదాసు ఆదివారం రూ.1,01,116/- విరాళమును అన్నదాన విభాగ ఏఈవో ప్రసాద్ కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం జూన్ 25వ తేదీన రామదాసు పేరున అన్నదానం జరిపించవలెనని కోరారు.

## భీమ్ నగర్లో శ్రీసాయి విద్యార్థుల స్వచ్ఛభారత్

యానాం: స్థానిక శ్రీసాయి జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థు లు భీమ్ నగర్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్లం విద్యాసం స్థల చైర్మన్ నల్లు నాగబాబు, ప్రిన్సిపాల్ మట్టపర్తి లోవరాజు ఆధ్వర్యంలో సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా నాలోవరోజు స్వచ్ఛభారత్ చేపట్టరు.

ఎన్ఎస్ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ నీహెచ్ కృష్ణసుధాకర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. విద్యార్థులు భీమ్ నగర్లో భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాలను శుభ్రంచేసారు. అనంతరం విగ్రహా ప్రాగణంలోను, పరిసర ప్రాంతంలో చెత్తా చెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఓలు వి. సూర్యనారాయణ, పే. రాజేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యానాం చేరుకున్న ఎన్నికల పరిశీలకురాలు సోమాభట్టాచార్టీ

యానాం: యానాం నియోజకవర్గనికి సంబందించి పశ్చిమ బెంగా లకు చెందిన ఐఎఎస్ అధికారిణి సోమాభట్టాచార్టీని ఎన్నికల పరిశీలకురాలు గా నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రికి అమె యానాం చేరుకున్నారు. పుదుచ్చేరిలో ఎకైకా పార్లమెంటు స్థానానికి సంబంధించి ఎప్రిల్ 18న పుదుచ్చేరిలో ఎన్నికలు నిర్వహించడానికి గాను ఇప్పటికే పలువురు యానాం చేరుకున్నారు.

## దేశం గూటికి వైకాపా నాయకులు

అమలాపురం : తెలుగుదేశం పార్టి అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ ల సమాక్షంలో అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామానికి చెందిన వై.సి.పి నాయకులు తెలుగుదేశం పార్టిలో చేరారు.

శెట్టి బలిజనాయకులు బొంతు శ్రీనివాసరావు, మాజీ సొసైటి అద్యక్షులు వెంకటేశ్వరావు, మాజీ ఎం.పి.పి ఊటుకూరి సుబ్రహ్మ ణ్యస్వామి, ఆధ్వ ర్యంలో 300మంది నాయకులు, కార్యకర్తలు పార్టిలో బాగమై నిరంతరం పార్టి అబివృద్ధికి పార్టి అభ్యర్థులను విజయపథంలో నడిపించడంలో కృషి చేస్తామని వారు అన్నారు.

## శ్రీ సత్య దుర్గా మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ నూతన కార్యవర్గం ఎన్నిక



అన్నవరం..... తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక మునమ్మ కొండపైన ఆదివారం నూతనంగా శ్రీ సత్య దుర్గా మెకానికల్ ఎలక్ట్రికల్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ స్థాపించారు.ఇందులో 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో యూనియన్ అధ్యక్షులుగా గాడికొయ్య. చిట్టిబాబు, ఉపాధ్యక్షుడుగా పలి వెల. సతీష్ సెక్రెటరీగా పెద్దిరెడ్డి. హరి, జాయింట్ సెక్రెటరీగా అనుసూరి. నాగేశ్వరరావు, ట్రెజరర్ గా దర్శిపూడి.సురేష్, జాయింట్ ట్రెజరర్ గా కోటిపల్లి. దుర్గ, మరియు మెంబర్స్ ను ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు గాడి కొయ్య.చిట్టి బాబు మాట్లాడుతూ అన్ని విధాలా యూనియన్ కి గుర్తింపు తెచ్చే విధంగా పాటుపడతానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ ఓనర్స్ అండ్ వర్కర్స్ 150 మంది సభ్యులు పాల్గొన్నారు.

## పాత అడివివరం ఎస్ సి కాలనీలో వైస్సార్సీపీ అభ్యర్థి అవాంతి ప్రచారం



సింహాచలం : 72 వ వార్డుపరిధి పాత అడివివరం ఎస్ సీ కాలనీలో వైస్సార్సీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస్ (అవాంతి) ప్రచారం చేపట్టారు.

ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ జగన్ నవరత్నాలు వివిధ పథకాలగురించి ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనని ఎమ్మెల్యే గా గెలిపించి రాష్ట్రంలో జగన్ ని సీఎం చేయాలంటూ ప్రచారం చేపట్టారు.

ఈ ప్రచారంలో ఆయనవెంట వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, కర్రి సత్తిబాబు, దాసరి కనకరాజు, వరదా నరసింహమూర్తి, లండ వెంకటరమణ, వర్మా, కిషోర్ ఇతర నాయకలు కార్యకర్తలు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్న కొత్తపల్లి చేనేత కార్మికులు

యు : కొత్తపల్లి: కొత్తపల్లి మండలం కొత్తపల్లి ,రవీంద్ర పురం గ్రామానికి చెందిన చేనేత కార్మికులు పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సమక్షంలో తెలుగు దేశం తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మికుల మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలోనే చేనేత కార్మికులకు న్యాయం జరిగిందని చేనేత కార్మికుల అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని చేనేత రంగ అభివృద్ధి కోసం వర్మ ఎంతగానో కృషి చేస్తున్నారని చేనేత వీధుల్లో ఎప్పుడు బురదగా ఉండేదని ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాలికి మట్టి అంటకుండా నడుస్తున్న మంటే అది తెలుగుదేశం ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పుణ్యమేనని అలాగే 50 సంవత్సరాల కే వృద్ధాప్య ఫించను పథకం, చంద్రన్న బీమా ముఖ్యంగా ఏ రంగంలో వారికైనా 50 సంవత్సరాలు దాటిన తర్వాత కష్టపడే ఓపిక నశిస్తుందని కంటి చూపు మందగిస్తుందని అలాంటి వారికోసం ఎవరి మీద ఆధారపడి పడకుండా ఇంటికి పెద్ద కొడుకుగా నెలకు రెండు వేల రూపాయల పెన్షన్ ను తెలుగుదేశం ప్రభుత్వం అందించడం చాలా ఆనందం అనిపించింది పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అనిశెట్టిసత్యానంద రెడ్డి రావు మాధవరావు పొన్నగంటి రామకృష్ణ మందుల వీరస్వామి బస్వా బాబురావు అల్లాడు చిన్నారావ్ గుద్ధటి బాబులు హెచ్చిన బాబురావు తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాల యం స్థానిక రైల్వేస్టేషన్ రోడ్ లో పట్టణ పార్టీ అధ్యక్షులు వీర్ల.సూరిబాబు అధ్యక్షతలో ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమలను గ్రామంలో ముమ్మరంగా కార్యకర్తలందరు ఐక్యంగా ప్రచారం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బొమ్మిడి. సత్తిబాబు,రాజాల. చిట్టి బాబు, సరమర్ల. మధుబాబుమడ్డు. వీరబాబు, పలివెల.సతీష్ , బండారు.సురేష్, మెరపల. నర్సయ్య, బండారు.రాంబాబు, దాసరి. శంకర్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఆటో డీ.. మహిళ కు స్వల్ప గాయాలు

కాట్రేనికోన : కాట్రేనికోన మండలం చెయ్యేరు పరిధిలోని అగ్రహారం వంతెన వద్ద బియ్యం లోడు ట్రాక్టర్ ఆటో డి కొనడంతో ఆటో కాలువలోకి బోల్తా పడి చిన్న పాప మహిళకు స్వల్ప గాయాలు అయ్యాయి. నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆర్ అండ్ బీ రహదారి నిర్మాణం జరుగుతోంది. అయితే ఆర్ అండ్ బీ రహదారి గుంతలు పడి అధ్వానంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ సమస్య ప్రమాదాలకు దారితీస్తోంది.

## ఎన్ఆర్ఐ టీడీపీ ప్రచార రథం ప్రారంభం



నర్సీపట్నం : ఎన్ఆర్ఐ టీడీపీ ప్రచార రథాన్ని నర్సీపట్నం టీడీపీ అభ్యర్థి మంత్రి చింత కాయల అయ్యన్నపాత్రుడు సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రచార రథాన్ని అనుసంధానం చేసిన ఎల్ఇడి స్కీన్ ద్వారా టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సంబంధించిన వీడియో లను చూపిస్తూ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు, మున్సిపల్ కౌన్సిలర్లు జలుమూరి వెంకటబంగార్రాజు పాల్గొన్నారు.

# ప్రసవ సంబంధ సమస్యలకు అందుబాటులో ఆధునిక వైద్యం

డాబాగార్డెన్స్ : మానవ మనుగడకు మూలకారణమైన ప్రసవం అనే ప్రక్రియ చాలా విశిష్టమైనదని అయితే ఈ ప్రసవించే ప్రక్రియలో వచ్చే సమస్యలకు ఆధునిక పరిజ్ఞానంతో త్వరితగతిన పరిష్కార మార్గాలు చూపవచ్చునని ఓబస్ట్రటిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ విశాఖపట్నం నూతన అధ్యక్షురాలు, జి ఐ ఎం ఎస్ ఆర్ హాస్పిటల్ ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్. టి. రాధ పేర్కొన్నారు. నగరంలో ఓ హోటల్లో నిర్వహించిన ప్రసవ సంబంధ గైనకాలజిస్టుల సదస్సులో ఆమె మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే దేశ భవితకు పునాది అని తెలిపారు. మానవ మనుగడ జరగాలంటే మహిళా ఆరోగ్యం ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఓబస్ట్రటిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ విశాఖపట్నం సంస్థకు నూతన కార్యవర్గాన్ని పూర్వ అధ్యక్షులు డాక్టర్. కె. సుబ్బరాజు ప్రకటించారు. సంస్థకు అధ్యక్షురాలిగా డాక్టర్. టి. రాధా, ఉపాధ్యక్షురాలిగా డాక్టర్. టి. పద్మావతి, డాక్టర్. ఐ. వానిలు, కార్యదర్శిగా డాక్టర్. యు. సుజాత పట్నాయక్, జాయింట్ సెక్రటరీలుగా డాక్టర్. డి. రేఖ, డాక్టర్. పి. శైలజ, డాక్టర్. పద్మావతి నాయుడు, ట్రెజరర్లుగా డాక్టర్. రాజ్యలక్ష్మి, డాక్టర్. షర్మిల కుమారి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి గైనకాలజిస్టులు ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొని గైనకాలజీ అంశంపై ప్రసంగించారు.

# భీమిలి ప్రచారంలో అవంతీ జోరు



భీమునిపట్నం : భీమిలి వై.కా.పా.అభ్యర్థి ముత్తంశెట్టి. శ్రీనివాసరావు, భీమిలి నియోజక వర్గం లో ఎన్నికల ప్రచారం లో రోజురోజు కు ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ నాయుకులు కార్యకర్తలతో మమేకమై ముందుకు సాగుతున్నారు. ఈ నియోజకవర్గంలో సమస్యలను తెలుసుకుంటూ వాటికి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.అన్ని వర్గాల ప్రజల నుంచి ఆయనకు విశేష ఆదరణ లభిస్తోందని నియోజకవర్గం లో వైసిపి శ్రేణులు ఆయనకు ప్రచారం లో వెన్నుదన్నుగా నిలుస్తూ ప్రచారాన్ని వేగవతం చేస్తున్నారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు కూడా ప్రచారం లో ముమ్మరం గా పాల్గొంటూ ఉదయం రాత్రి ప్రచారం కొనసాగిస్తున్నారు. అవంతీ సతీమణి జ్ఞానేశ్వరి, కుమార్తె ముత్తంశెట్టి.ప్రియాంక, అల్లుడు శ్రవణ్ కుమార్ లు ప్రచారం నిర్వస్తున్నారు. భీమిలి డివిజన్ 18,20,21 వార్డ్ లలో తగరపువలస ఆదివారం వైకాపా అభ్యర్థి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు విస్తృత ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు 40 సంవత్సరాలకే పించన్ ఇచ్చే ఏర్పాటు చేస్తానని,బడుగు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమానికి వైసిపి పెద్ద పీట వేస్తుందని సముద్ర తాకిడికి కోతకు గుర్వకుండా రక్షణ గోడ నిర్మాణం చేపేడతానని,రిజర్వేషన్ ల్లో సముచిత స్థానం కలిపిస్తానని వేటకు వెళ్ళని 45 రోజులు ఎన్ ఆర్ ఈ జీఎస్ కింద ఉపాది కలిపిస్తామని అన్నారు.ఈ పర్యటనలో బాగంగా ఏపీ మత్స్యకార యువజన సమాఖ్య రాష్ట్ర అద్యక్షులు వాసుపల్లి జానకిరాం,18 వార్డ్ లో జీ రాజేష్,శరత్ టి.సంతోష్,తోపాటు 50 మంది వై.సి.పి.లో చేరారు. వారి కి పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు.అనంతరం ఇంటింటికి నవరత్నాలు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్నను, అవంతీ.శ్రీనివాసరావు లను గెలిపించ వలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ వంగపండు ఉష హుషారైన గీతాలు ఆలపిస్తూ పలువిరిని ఆకట్టుకున్నాయి. ఇందులో వాసుపల్లి కొండబాబు, వాసుపల్లి ఎల్లాజీ, అల్లిపిల్లి.నరసింగరావు, అక్రమాని. రామునాయుడు, చిల్ల. కరుణాకర్ రెడ్డి, మైలపల్లి లక్ష్మణరావు, పాసి స్వర్ణలత,అరెమ్మ, మైలపల్లి.షణ్ముఖరావు, తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో సోమవారం ఏడు నామినేషన్లు

భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికలల్లో నామినేషన్ దాఖలు చేయడానికి నేటితో గడువు ముగిసింది. భీమిలి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం పన్నెండు నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ రోజు ప్రధాన పార్టీ లైన బీజేపీ, కాంగ్రెస్ తో పాటు మొత్తం ఏడు నామినేషన్లు దాఖలయ్యాయి. సోమవారం మొత్తం పన్నెండు మంది అభ్యర్థులు, ఇరవై రెండు సెట్లు నామినేషన్స్ దాఖలు అయ్యాయని ఎన్నికల నిర్వహణ అధికారి బాలా త్రిపుర సుందరి తెలియజేశారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ నుండి తెడ్డు రామదాసు, బీజేపీ పార్టీ నుండి కోరాడ అప్పారావు, జన జాగృతి పార్టీ నుండి దొడ్డి ప్రభావతి ,శివసేన పార్టీ నుండి గండికోట రాజేష్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా బంక వెంకట అప్పారావు,కూన బాబురావు,బంక వెంకట అప్పారావు లు నామినేషన్స్ దాఖలు చేశారు.

# ఉత్తర నియోజక వర్గం ప్రజలకు అండగా ఉంటాము

**- నియోజక వర్గం ప్రజల ఆదరణ మరువలేనిది - రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుంది**

**- రాష్ట్రంలో 80 వేల కోట్ల వ్యయంతో 30 లక్షల ఇళ్లు నిర్మించడమే చంద్రబాబు లక్ష్యం**

**- ఎన్నికల ప్రచారంలో టీడీపీ విశాఖ ఎంపి అభ్యర్థి భరత్ - ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాస్ రావు**





కంచరపాలెం : ఉత్తర నియోజక వర్గం ప్రజలకు అండగా తాను వుంటానని టీడీపీ విశాఖ ఎంపి అభ్యర్థి భరత్ , టీడీపీ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాస్ రావు పెర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 39 వ వార్డు మాధవధార , మురళీ నగర్ తదితర ప్రాంతల్లో సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గున్న వారికి ప్రజలు బ్రమ్మరథం పట్టారు . ఈసందర్బంగా మాట్లడుతూ ఎంపి అభ్యర్థి భరత్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం హయంలో విశాఖ పార్రశామికంగా అబివృద్ధి చెందిందని తిరిగి టిడిపి అదికారం లోకి వస్తే విశాఖను పారిశ్రామికంగా మరింత అబివృద్ది చేస్తామన్నారు .అదే విదంగా విశాఖకు వాల్తేరుతో కూడిన రేల్వే జోన్ సాధిస్తామన్నారు . దివంగత నేత ఎం .వి.వి.ఎస్ మూర్తి వారసునిగా ప్రజలముందికి వచ్చానని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు . ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాస్ రావు మాట్లడుతూ టీడీపీ ప్రభుత్వం హయంలో విశాఖపట్నానికి అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చిందని అన్నారు . ఉత్తర నియోజకవర్గం లో ప్రజలు టీడీపీ కుటుంబ సభ్యులని గత 20 సంవత్సరాల నుండి సరైన నాయకుడు లేరని 1999 ఒక్కసారి టీడీపీ విజయం సాధించిందని లో టీడీపీ మద్దతుతో బీజేపీ అభ్యర్ధికి నియోజకవర్గంలో అవకాశం కల్పించడం జరిగిందని అయితే రాష్ట్రాల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండికూడా ఉత్తర నియోజకవర్గం ప్రతి పక్షంలో ఉండిపోయిందని కార్యకర్తలు ఆవేదన చెందేవారన్నారు. ఇప్పుడు పరిస్థితి లేదని ఉత్తర నియోజకవర్గం లో భారీ మెజారిటీ తో టిడిపి అదికారం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ముక్యంగా విశాఖ నగరంలో ఉత్తర నియోజకవర్గం ఉత్తమ నియోజకవర్గమని అన్నివర్గాల ప్రజలకు పుట్టినిల్లు లాంటిదని అటువంటి ఉత్తర నియోజకవర్గం లో తనకు రాబోవు ఎన్నికల్లో అవకాశం కల్పించినందుకు టీడీపీ అధిష్టానానికి ఈసందర్బంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజక వర్గం ప్రజలకు తాను రక్షణ కవచంలా ఉంటానని భరోసా కల్పించారు . అంతకుముందు మాధవధార ప్రాంతంలో ఉన్న కనకమహాలక్ష్మి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు . కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు , టిడిపి అదికార ప్రతినిధి సనపల పాండురంగారావు , 39 వ వార్డు మాజీ కార్పొరెటర్ సనపల శీతారామాంజనేయులు , 38 వ వార్డు అద్యక్షుడు గండి వీరన్న చౌదరి ,వార్డు టీడీపీ నాయకులు తాతినేని శ్రీనివాసరావు , పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతులు

పాచిపెంట : రానున్న మరో 15 రోజులు వ్యవధిలో ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండగా ఒక ప్రక్క రాజకీయ పార్టీల నేతలు టెన్షన్ పడుతుండగా సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికలు వేళ శాంతి భద్రతలు సమస్యలు ఎలా ఉంటాయోనన్న టెన్షన్ ఈ ప్రాంత పోలీసు అధికారులను వెంటాడుతుంది. ప్రధానంగా సాలూరు నియోజకవర్గం పరిధిలో గల పాచిపెంట, సాలూరు, మక్కువ, మెంటాడ మండలాల్లో గల సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో గల నెలరోజులు నుండి పోలీసు అధికారులు శాంతి భద్రతలు అంశంపై కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా సాలూరు సర్కిల్ పరిధిలో గల మక్కువ, పాచిపెంట, సాలూరు పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో సిఐ ఇలియాజ్ మహ్మద్ ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలుతో ప్లాగ్మార్చ్‌ను నిర్వహిస్తున్నారు. అలాగే వివాదాలకు ముద్ర పడిన పాత కేసులు కలిగిన వారిని రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించి బైండోవర్ కేసులు నమోదు చేశారు. అలాగే పాచిపెంట మండలంలో గల అత్యంత సమస్యాత్మక గ్రామాలు మోసూరు, కర్రివలస, కేసలి, పాచిపెంట గ్రామాల్లోనూ సాలూరు మండలం మామిడిపల్లి, శివరాంపురం, మక్కువ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సాయుధ పోలీసు బలగాలతో సిఐ ఇలియాస్ మహ్మద్ సంబంధిత ఎస్ఐలు అలాగే పిఆర్పిఎఫ్ ఎపిఎస్పి ప్రత్యేక బలగాలుతో కవాతులు నిర్వహించి ముందస్తు హెచ్చరికలు చేస్తున్నారు.

పాచిపెంట మండలంలో పాంచాళి, గురువునాయుడుపేట, మాతుమూరు గ్రామాల్లో భారీ పోలీసు బలగాలతో ప్లాగ్మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాచిపెంట ఎస్ఐ ఎ.సన్యాశినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో బిజెపిదే విజయం

## పొలిమేర శెట్టి శ్రీనివాసరావు



ములగాడ: భారతీయ జనతా పార్టీకి సైనికుల్లా పని చేస్తున్న పార్టీకి సేవలు అందిస్తున్న భారతీయ జనతా పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొలిమేర శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గాజువాక డిపో నుండి గోపాలపట్నం వరకు సుమారు 200 మంది పార్టీ సైనికులతో కలిసి నినాదాలు చేస్తూ ఆయన చేతుల మీదగా పార్టీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు పశ్చిమ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బుద్ధ చంద్రశేఖర్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా పారిశ్రామిక ప్రాంతం నుండి పార్టీ అభిమానులు పార్టీ కార్యకర్తలతో కలిసి ఈ ర్యాలీని నిర్వహించామని రానున్న ఎన్నికల్లో పార్టీ దృష్టిలో పెట్టుకుని కమలం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయకులు వైస్ ప్రెసిడెంట్ గజపతిరావు విజయ్ బాబు ఎస్ మహేష్ గురుమూర్తి గుప్త తదితరులు పాల్గొన్నారు.

## వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డుల్లో సుడిగాలి పర్యటన



ములగాడ: రానున్న ఎన్నికల్లో జగన్ అన్న ముఖ్యమంత్రి అయితే ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేస్తామని ఉద్దేశంతో జివిఎంసి 47 పరిధిలోగల అశోక్ నగర్ బర్మా కాలనీ నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో వై ఎస్ ఆర్ సి పి జిల్లా ప్రధాన కార్యదర్శి శరగడం పత్నిరావు ఆధ్వర్యంలో వార్డుల్లో సుడిగాలి పర్యటన చేశారు అనంతరం స్థానిక ప్రజలకు జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు కరపత్రాలను అందజేసి వాటి గురించి వివరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇటువంటి అవినీతికి పాల్పడకుండా పార్టీకి ఎన్నో సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిరు పశ్చిమ నియోజకవర్గ నగర అధ్యక్షులు మళ్ల విజయ్ ప్రసాద్ ప్రజల్లో మచ్చలేని మనిషిగా నిలిచారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మళ్ళ విజయ్ ప్రసాద్ కు పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ మీ అమూల్యమైన ఓటు గుర్తును ఫ్యాన్ పై వేసి గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో 48 వ వార్డు అధ్యక్షులు వాసు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## *వైస్సార్ సిపి 30 మంది చేరిక*



*విశాఖపట్నం : సోమవారం సీతమ్మధార బి.ఎస్.లేవుట్ లో గల పార్టీ కార్యాలయంలో 40 వార్డు మర్రిపాలెం పార్వతీ నగర్ కి చెందిన 30 మంది యువకులు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఆధ్వర్యంలో పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఒక సైనుకుడిలా పని చేసి, మన జగనన్న ముఖ్యమంత్రి ని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వినయ్ ( విన్నూ) మరియు యూత్ సభ్యులు హాజరయ్యారు.*

# చిత్రభాను

## *బయోపిక్ కోసం 24 కోట్లు!*



దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి, సినీనటి జయలలిత జీవితం ఆధారంగా తలైవీ పేరుతో ఓ సినిమా తెరకెక్కనున్నది. ఈ బయోపిక్‌లో జయలలిత పాత్రలో బాలీవుడ్ నటి కంగనారనౌత్ నటించనున్నది. ఈ సినిమా కోసం ఆమె ఇరవై నాలుగు కోట్ల పారితోషికాన్ని స్వీకరించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దేశంలోనే అత్యధిక రెమ్యునరేషన్‌ను అందుకోనున్న కథానాయికగా కంగనారనౌత్ నిలవబోతున్నట్లు సమాచారం. ప్రస్తుతం బాలీవుడ్‌లో ప్రియాంకచోప్రా, కరీనాకపూర్, రణ్‌వీర్‌సింగ్, షాహిద్ కపూర్‌లాంటి స్టార్ నాయకానాయికలు సినిమా కోసం పదికోట్ల రూపాయల వరకు పారితోషికాన్ని వసూలు చేస్తున్నారు. సంజయ్‌లీలాభన్సాలీ దర్శకత్వంలో రూపొందిన పద్మావత్ సినిమా కోసం దీపికా పదుకునే 13 కోట్ల రెమ్యునరేషన్‌ను అందుకోవడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. వారితో పోలిస్తే కంగనా తలైవీ కోసం రెండింతల పారితోషికాన్ని స్వీకరించనున్నట్లు తెలిసింది. పాన్ ఇండియన్ సినిమాగా అన్ని భాషల వారికి ఈ బయోపిక్ చేరువకావాలంటే కంగనా రనౌత్ లాంటి ప్రతిభాసంపత్తి, ఇమేజ్ కలిగిన నటి అయితేనే బాగుంటుందని భావించిన చిత్రబ ృందం ఆమెకు 24 కోట్ల పారితోషికం చెల్లించడానికి సిద్ధపడినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

ఈ సినిమాపై కంగనా రనౌత్ మాట్లాడుతూ జయలలిత కథతో నా జీవితానికి దగ్గరి పోలికలు ఉన్నాయి. ఈ బయోపిక్ కథను దర్శకుడు చెబుతున్నపుడు నా కథే వింటున్న అనుభూతికి లోనయ్యాను. ఎన్నో గొప్ప విజయాల్ని సాధించిన స్ఫూర్తిదాత జయలలిత పాత్రలో నటించడం ఆనందంగా ఉంది అని తెలిపింది. ఏ.ఎల్ విజయ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి విజయేంద్రప్రసాద్ కథను అందిస్తున్నారు. విష్ణు ఇందూరి నిర్మిస్తున్నారు.

## *రజనీ ద్విపాత్రాభినయంలో..*



రజనీకాంత్ కథానాయకుడిగా మురుగదాస్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. చాలా ఏళ్ల తరువాత రజనీ ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నారని తెలిసింది. అంతే కాకుండా ఆయన ద్విపాత్రాభినయం చేయనున్నారని చిత్ర వర్గాల సమాచారం. ఒక పాత్రలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, మరో పాత్రలో సామాజిక కార్యకర్తగా కనిపిస్తారట. రజనీకాంత్ నటించిన మూండ్రు ముగమ్ పోలీస్ ప్రధాన చిత్రాల్లో ఇప్పటికీ తిరుగులేని చిత్రంగా నిలిచింది. ఆ స్థాయిలో మళ్లీ రజనీ పోలీస్ పాత్రలో కనిపించలేదు. మురుగదాస్ తెరకెక్కించనున్న చిత్రంలో సుదీర్ఘ విరామం తరువాత పోలీస్ పాత్రలో రజనీ కనిపించబోతుండటం ఆసక్తికరంగా మారింది. త్వరలో తెరపైకి రానున్న ఈ సినిమా ముంబై నేపథ్యంగా సాగుతుందని, నయనతార, కీర్తిసురేష్ కథానాయికలుగా నటించనున్నారని సమాచారం. చిత్రాన్ని త్వరగా పూర్తి చేసి దీపావళికి విడుదల చేయాలని చిత్ర బ ృందం సన్నాహాలు చేస్తోంది.

## నెగెటివ్ పాత్రలకైనా సిద్ధమే!



గతంతో పోలిస్తే ప్రేక్షకుల అభిరుచి మారింది. ప్రస్తుతం సహజత్వానికి దగ్గరగా వుండే చిత్రాలు, పాత్రల్నే ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అలాంటి పాత్రలకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నాను అన్నారు యువ హీరో రామ్ కార్తీక్. ఇట్స్ మై లైఫ్ సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఆయన ఇప్పటి వరకు ద ృశ్యకావ్యం, మంచు కురిసే వేళలో, మౌనమే ఇష్టం, వేర్ ఈజ్ ద వెంకటలక్ష్మి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా రామ్‌కార్తీక్ మాట్లాడుతూ మాది వైజాగ్. చిన్నతనంలోనే మా కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. అనుకోకుండా ఇట్స్ మై లైఫ్ సినిమాతో హీరో అయ్యాను. ఆ తరువాత దర్శకుడు తేజ చిత్రాలకు పనిచేసిన రామానంద్‌గారి వద్ద నటనలో మెళకువలు నేర్చుకున్నాను. ఆ తరువాత నేను నటించిన సినిమాలన్నీ మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. తమిళంలో అవకాశాలు వస్తున్నాయి. ఓ ద్విభాషా చిత్రాన్ని చేయబోతున్నాను. దీనితో పాటు ఇటీవల ఓ కొత్త తరహా కథని విన్నాను. దానికి సంబంధించిన పూర్తి వివరాల్ని త్వరలో తెలియజేస్తాను. షో టైమ్‌తో పాటు మామా చందమామ చిత్రాలు విడుదలకు సిద్ధంగా వున్నాయి. చదలవాడ శ్రీనివాసరావు నిర్మిస్తున్న ఓ ద్విభాషా చిత్రంలో నటిస్తున్నాను. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్ని నిర్మాణ సంస్థే స్వయంగా ప్రకటిస్తుంది. నిర్మాణ సంస్థ, స్క్రిప్ట్, పాత్ర నచ్చితే నెగెటివ్ పాత్రలకైనా సిద్ధమే అన్నారు.

## రాజకీయ ప్రక్షాళనకే
# జనసేన ఆవిర్భావం

- రాష్ట్ర ప్రజలకు మేలుచేయడమే పవన్ ఉద్దేశ్యం
- నాకు అవకాశమివ్వండి.. అభివృద్ధి బాటపట్టిస్తా
- జనసేన అభ్యర్థి ఉషాకిరణ్ నామినేషన్



విశాఖపట్నం: విశాఖ ఉత్తర నియోజకవర్గం జనసేన అభ్యర్థిని పసుపులేటి ఉషాకిరణ్ సోమవారం ఉదయం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఉషాకు జై కొడుతూ అశేష జన సైన్యం వెంటనడవగా, డప్పువాయిద్యాలతో అభిమానుల నృత్యాలతో, అభిమానుల నినాదాలతో ఉత్తర నియోజకవర్గం హోరెత్తిపోయింది. ముందుగా సీతమ్మధార నార్త్ ఎక్స్టెన్షన్ ప్రాంతంలోని శ్రీ అభయాజంనేయస్వామి వారి దేవాలయాన్ని ఉషాకిరణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశిస్సులు పొందారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అభిమానుల నినాదం మధ్య ఎన్నికల అధికారికి ఉత్తర నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థిగా ఉషాకిరణ్ నామినేషన్ పత్రాలను అందచేశారు. ఆమెకు పలువురు శు భాకాంక్షలు తెలిపారు. అక్కడి నుంచి ప్రచారానికి పలు ప్రాంతాలు వెళ్లారు. ఈ సందర్భంగా పసుపులేటి ఉషాకిరణ్ మాట్లాడుతూ కుళ్లిన రాష్ట్ర రాజకీయాలను ప్రక్షాళన చేసేందుకే జనసేన' అవిర్భవించిందన్నారు. జనసేనాని పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశ్యంతోనే రాజకీయాల్లోకి వచ్చారన్నారు. నైతిక విలువల గల రాజకీయాలు నెరుపుతూ ,సిద్దాంతాలతో జనసేన ముందుకు వెళు తున్నదన్నారు. ప్రజలు మద్దతు ఇచ్చిరాష్ట్రంలో జనసేన అధికారంలోకి వచ్చే విధంగా దోహదపడాలని పిలుపునిచ్చారు. పవన్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వుంటారని పేర్కొన్నారు. అలాగే జనసేన అభ్యర్థి ఉత్తర నియోజకవర్గం నుంచి తాను పోటీచేస్తున్నానని, తనకు ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇస్తే నియోజవర్గాన్ని ఐదేళ్లలో అభివృద్ధిబాట పట్టిస్తానన్నారు. ఉత్తర నియోజకవర్గం సమస్యలపై తనకుపూర్తి అవగాహన వుందన్నారు. ఆయా సమస్యలు పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. ఇంతవరకు తనకు ఎలాంటి ప్రభుత్వ పదవులు లేకపోయినా ,పార్టీ నాయకురాలిగానే నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ ప్రజలకు అనేక సేవలు అందించానని గుర్తు చేశారు. సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించానన్నారు. ప్రజలను తన సేవలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. గాజు గ్లాస్‌పై ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్లమెంటు అభ్యర్థి వీవీ లక్ష్మీనారాయణ, బొగ్గ శ్రీను, మురళి, బొడ్డేటి రఘు, గుంటూరు భారతి, జనసేన వీర మహిళలు, అభిమానులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వైకాపాకు ఓటేయండి
# సంక్షేమ రాజ్యం స్థాపించండి

- జగనన్న రావాలి - నవరత్నాలు తేవాలి
- ఎమ్మెల్యే రాజు.. కాదు కాదు.. భూకబ్జాల (రా)రాజు
- రైతుల కడుపుకొట్టాడు.. ఓటుతో రాజును ఓడించండి
- వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యేగా ధర్మశ్రీ నామినేషన్



చోడవరం: స్థానిక మండలంలోని సోమవారం వైఎస్ఆర్ సీపీ ఎమ్ఎల్ఏగా కరణం ధర్మశ్రీ చోడవరం ఎమ్ఆర్ఓ ఆఫీసులో నామినేషన్ పత్రం బి-ఫారాన్ని ఎలక్షన్ ఆఫీసరుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు మరియు ముఖ్యంగా తెలుగింటి ఆడపడుచులు అన్న రాజశేఖరరెడ్డి ఆత్మ శాంతించే విదంగా, అయన ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి పెద్ద ఎత్తున పార్టీ జెండాలతో ఆడపడుచులు జగనన్న రావాలి అంటూ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ధర్మశ్రీ నామినేషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మశ్రీ నాలుగు రోడ్ల కూడలిలో మాట్లాడుతూ టీడీపీ ఎమ్ ఎల్ ఏ రాజు మన చక్కెర కర్మాగారంలో రెండువందల కోట్లు మింగేసాడంటూ, ముందు కార్యకర్తలను ఉంచి వెనకాల డైరెక్షన్ చేస్తాడంటూ ప్రజల్లో చెడ్డపేరు రావడం, ఇరవై ఒక్క మైనింగ్ క్వారీలు ఇతని ఆదీనంలో వున్నాయంటూ, ఎక్కడ చూసినా భూకబ్జాలు చేయడంతో మైనింగ్ భూకబ్జాలరాజు అంటు పేరుపొందాడు ఇవన్నీ ప్రజలు దృష్టిలో పెట్టుకుని ఆరోజు రాజశేఖర్ రెడ్డికి జన నీరాజనం పాడారు. ఈరోజు మరల నాకు నీరాజనం పాడుతున్నందుకు మేమే తప్పక గెలిచి తీరుతామంటూ అన్నారు. రాజు వ్యక్తిగత రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చాడంటూ, ప్రజల యోగక్షేమం గురించి ఆలోచించలేదంటూ ప్రజలకు రాజు ఏమీ చెయ్యలేదన్న నిదర్శనమే ఈరోజు వై ఎస్ ఆర్ సి పి లో నిదర్శనమంటూ, ఓప్రక్క వన్ సైడ్ వార్ జరుగుతున్నపుడికి మన చక్కెర కర్మాగారాన్ని కొల్లగొట్టాడంటూ 200 కోట్లు మింగేసాడంటూ ఆ రోజు రాజశేఖర్ టెడ్డి వందకోట్లు లాభం చూపిస్తే ఈరోజు వైలాది కోట్లు నష్టంచూపిస్తూ రైతులు కడుపు కొట్టాడంటూ దీనికి ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఓటు రూపంలో పోటుపొడుస్తారంటూ, రాజు కు బుద్ధిచెప్పే టైం వచ్చిందంటూ, ఇక అవినీతి ఆటలు సాగవంటూ, మైనింగ్ భూకబ్జా ఆటలు సాగవంటూ బుద్ధిచెప్పే టైం దగ్గరపడిందంటూ ధర్మశ్రీ అన్నారు.



ఈ కార్యక్రమంలో చోడవరం వైఎస్ఆర్ సీపీ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, అంతకాపల్లి మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవిందు, నియోజకవర్గ మాజీ సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, జెడ్‌పీటీసీలు, మండల ప్రెసిడెంట్‌లు, పలు అనుబంధ సంఘాల నాయకులు, భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





మురళీనగర్ నుంచి కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థిగా పేడాడ రమణి కుమారి కలెక్టర్ కార్యాలయంలోను, కాంగ్రెస్ శాసనసభ సభ్యునిగా జి. గోవిందరాజులు ఎమ్మార్వో ఆఫీసులోను తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు తరలిరాగా జనసందోహం మధ్య తమ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో సుంకు వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గీతంలో ఎలక్ట్రికా "సాంకేతిక ఉత్సవం "

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఇఇఇ) విభాగం ఆద్వర్యంలో ఎలక్ట్రికా సాంకేతిక యవజనోత్సవం సోమవారం ప్రారంభం అయింది. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిల్ ప్రొఫెసర్ ఎమ్.వెంకటేశ్వరరావు అద్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ఎ.రాములు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ కె.అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్క్యూట్రిక్స్, ఎంబెడెడ్, గ్లోబల్ రీసైక్లింగ్ వంటి పలు సాంకేతిక పోటీలను, వర్క్‌షాప్‌లను నిర్వహించారు. వివిధ కళాశాలల నుంచి దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.






## బలీయమైన కోరిక.. సంసిద్దత.. పట్టుదల
# విజయసాధనకు కీలక మంత్రాలు



విశాఖపట్నం: మాజీ ఇండియన్ టెస్ట్ క్రికెటర్, క్రికెట్ వ్యాఖ్యాత మరియు ఐ.పి.ఎల్. ఫ్రాంచైసీ సన్ రైజర్స్, హైదరాబాద్‌నకు మెంటర్ అయిన వి.వి.ఎస్.లక్ష్మణ్ సోమవారం ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, వైజాగ్ విద్యార్థుల ప్రేరేపించే అద్భుత చర్చాగోష్టి నిర్వహించారు. ఓక్రిడ్జ్ వారిచే నిర్వహించబడుచున్న ఓక్ ఇన్‌స్పైర్ ఆన్' అనే అంశంలో భాగంగానే ఈ ప్రసంగం నిర్వహించారు. లక్ష్మణ్ మెడిసిన్ చదివి డాక్టర్ కావాలా? లేక ఒక అంతర్జాతీయ క్రికెటర్‌గా నిలవాలా? తన అభిలాషను సాకారం చేసుకోవాలా? అని నలిగిపోయారు. దీనిని ఒక సవాలుగా స్వీకరించి, ఈ రంగంలో బాగా శ్రమించి క్రికెట్లో నేను అనుకున్నది సాధించుకోగలిగానని వివిఎస్ లక్ష్మణ్ చెప్పారు.

## కళింగ వైశ్యుల ఆత్మీయ సమావేశం



13వ వార్డు సీతంపేటలో జరిగిన కళింగ వైశ్యల ఆత్మీయ సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు మరియు 13వ వార్డు వైసీపీ ప్రెసిడెంటు సారిపిల్ల గోవింద, బీ.గోవింద, మనీశ్ రావు, రమణ తదితరులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com